21 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 114 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper




## విద్యావ్యవస్థలో సమూల మార్పులు జరగాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:** విద్యార్థి దశ ఎంతో విలువైనదని, ఈ సమయాన్ని వృధా చేయకుండా సరైన రీతిలో

"అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సిఉంటుంది.

హెచ్-1బి వీసాల రుసుము భారీగా పెంపు

ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు

# భారతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు




వీసా కావాలన్నా..రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే

నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు

ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్

**వాషింగ్టన్, సెప్టెంబర్20(వెలుతురు):** అమెరికాలో హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భారతీయులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉంటారు. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధారణ ఛార్జీలు చెల్లించాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను అమెరికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. సాధారణంగా కంపెనీలే



ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఆ ఫీజును భారీగా పెంచేయడంతో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇది పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్లు- యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు-



## విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పే

- అదే మనకు అతిపెద్ద శత్రువు
- విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం
- ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక

**గాంధీనగర్, సెప్టెంబర్20 ( వెలుతురు):** హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ

## ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ... ఓరుగల్లు గడ్డ మీద...

నేటి నుంచే(ఆదివారం) బతుకమ్మ సంబురాలు

ఆరంభ వేడుకల్లో పాల్గొననున్న మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, సీతక్క

రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు: మంత్రి సురేఖ.





## నేటినుంచి బతుకమ్మ సంబరాలు

శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్



## వీసా ధరలు విపరీతంగా పెంపు

- మోడీకి ట్రంప్ రిటర్న్ గిఫ్ట్, ● కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎద్దేవా





## దేవుడి భూములపై లీగల్ ఫైట్ గట్టిగా చేయండి

న్యాయ పోరాటం సరైన రీతిలో ఎందుకు జరగడం లేదు

ఎండోమెంటు గవర్నమెంటు ప్లీడర్ల సమావేశంలో మంత్రి సురేఖ

ప్రతి ఆరు నెలలకొక సారి సమావేశం పెట్టి స్టేటస్ చెప్పాలని ఆదేశం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:** దేవుడి భూములపై లీగల్ ఫైట్ గట్టిగా చేయాలని.. అసలు న్యాయ పోరాటం సరైన రీతిలో ఎందుకు జరగడం లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి పేషీలో ఎండోమెంటు గవర్నమెంటు ప్లీడర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి సురేఖ మాట్లాడుతూ.. ఎండోమెంటు కేసుల

## ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- అందుకోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నాం
- ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో భరోసా
- వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే దుస్థితి లేదు
- మహిళాశక్తి కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి




**హైదరాబాద్,సెప్టెంబర్20( వెలుతురు):** మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను ఇప్పటికే 150 ఆర్టిసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టిసి బస్సులకు మహిళలను యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు- చెల్లించిందని, 96 లక్షల కుటు-

## ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ

- దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక టెక్నాలజీతో నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం
- ఫ్యాక్టరీ లో ట్రయల్ రన్ విజయవంతం
- సీఎం రేవంత్ రెడ్డి లాంగ్ విజన్ తో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ
- ఆయిల్ ఫామ్ సాగులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలవనుంది

త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం మంత్రి తుమ్మల



**నర్మేట్ట వెలుతురు సెప్టెంబర్ 20:** నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ తో ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ పట్టనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.శనివారం నాడు అధికారులతో కలసి సిద్దిపేట జిల్లా నర్మేట్ట లో ఆయిల్ ఫెడ్ 300 కోట్లతో నిర్మాణం చేసిన పామాయిల్ ఫ్యాక్టరీ పరిశీలించారు.ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులను సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి లాంగ్ విజన్ తో నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టామని, దేశంలోనే తొలి సారిగా

## రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు

చెత్తపన్ను తొలగించడమే కాదు..రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా

మాచర్లలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



**పల్నాడు,సెప్టెంబర్20( వెలుతురు):** రౌడీయిజం చేసినా.. విధ్వంసం చేసినా.. చూస్తూ ఊరుకోను అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మాచర్లలో అందరూ సంతోషంగా ఉన్నారని, ఇది శాశ్వతం కావాలని అన్నారు. మాచర్లలో చాలా మంది అరాచకాలు చేశారని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాచర్లలో సిఎం మీడియాతో మాట్లాడుతూ..మీ పరిసరాల్లోని చెత్తనే కాదు.. రాజకీయ చెత్తనూ తొలగించాలని, జిఎస్టి తగ్గింపుతో ముందే దసరా, దీపావళి వచ్చాయని తెలియజేశారు.

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

- కొత్త పార్టీపైనా ఇప్పడే నిర్ణయం తీసుకోలే
- ఇరిగేషన్‌పై గతంలోనే కెటిఆర్‌ను హెచ్చరించా
- ఆల్మట్టిపై సిఎం పెదవి విప్పాల్సిందే
- రాజకీయాల్లో తొక్కుకుంటూ ముందుకు పోవాల్సిందే
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత



## విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

## నేటినుంచి బతుకమ్మ సంబరాలు

**హైదరాబాద్,సెప్టెంబర్20( వెలుతురు):**

తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని ఉద్ఘాటించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకూ తొమ్మిది రోజుల పాటు- ఆట పాటలతో అందరూ వైభవంగా ఈ పండుగను జరుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను సీఎం రేవంత్‌రెడ్డి ప్రార్థించారు తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని, పూలను దేవతగా కొలిచేదే బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని తెలిపారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాలలో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు.

## విద్యావ్యవస్థలో సమూల మార్పులు జరగాలి



వినియోగించుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. శనివారం ఆదిలాబాద్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల -1లో పీఎం శ్రీ పథకం కింద 2 అదనపు తరగతుల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యారంగం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తూనే విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వం కు విన్నవించారు.విద్య వ్యవస్థలు చాలా మార్పులు రావాల్సి ఉందని పేర్కొన్నారు. గతంలో కేవలం 35 మార్కులు వచ్చి పాస్ అయితే సరిపోయేదని, కానీ ప్రస్తుతం కాంపిటీషన్ సమాజంలో ఉత్తమ ర్యాంక్ లు వస్తేనే విద్యార్థికి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రాథమిక, ఉన్నత విద్య లో సరైన ప్రామాణికతను అందించాలని, అప్పుడే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయన్నారు. భారతదేశంలోని పురాతన విద్యా వ్యవస్థ పై వివిధ దేశాలు అధ్యయనం చేస్తున్నాయని, అందుకు చదువుల తల్లి సరస్వతీ దేవి ని ఫోటోలు పెట్టి పూజించడమే దీనికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సోమయ్య, ప్రిన్సిపల్ నీలాదేవి, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు ఆకుల ప్రవీణ్.జోగు రవి.విజయ్. కృష్ణ యాదవ్ శ్రీనివాస్ ఓ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ... ఓరుగల్లు గడ్డ మీద...

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:**

ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ... ఓరుగల్లు గడ్డ మీద నేటి(ఆదివారం) నుంచి బతుకమ్మ సంబురాలు షురూ కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలు వరంగల్ పట్టణంలోని వెయ్యి స్తంభాల గుడిలో ప్రారంభం అవనున్నాయి. అయితే, ఆరంభ వేడుకల్లో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసి... రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. సకల జనులు, సబ్బండ వర్ణాలు కలిసి ఐక్యత స్ఫూర్తిని చాటేలా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు రూపొందిందన్నారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నహాలు చేసిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఇదే విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, అన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వవ్యాప్తంగా చాటుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## తెలంగాణ ఆడపడుచులందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:**

పల్లెకు కొత్త అందాన్ని తీసుకొచ్చే పూల పండుగ బతుకమ్మ పండుగ తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడబిడ్డలంతా ఓచోట చేరి ఆటపాటలతో ఆనందంగా జరుపుకొనే తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులందరికీ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండగ బతుకమ్మ పండగ ను ఎంగిలిపుల బతుకమ్మ తో ప్రారంభమై సద్దుల బతుకమ్మ తో ముగిసే పండగ ను ఆడబిడ్డలంత ఒక దగ్గరికి చేరి పిల్లా పాపలతో కుటుంబ సభ్యులంతా ఆనందోత్సాహాల మధ్య ఆటపాటలతో ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

# భారతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు

తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు. ట్రంప్ నిర్ణయంపై దిగ్గజ టెక్ కంపెనీలు అయిన యాపిల్, గూగుల్, మెటా ఇంతవరకు స్పందించలేదు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసా తీసుకొచ్చారు. హెచ్-1 బి వీసాలను మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. దీంతో ఈ వీసాను ఉపయోగించుకొని ఎంతో మంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించి ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. మరోవైపు గోల్డ్‌కార్డును సైతం ట్రంప్ ప్రకటించారు. దీనికి 10 లక్షల డాలర్లుగా నిర్ణయించారు. దీని ద్వారా అమెరికాకు 100 బిలియన్ డాలర్లు సమకూరే అవకాశం ఉంది. పన్నుల తగ్గింపు, అభివృద్ధి ప్రాజెక్టులకు, రుణాల చెల్లింపులకు గోల్డ్‌కార్డు నిధులు వినియోగించనున్నట్లు ట్రంప్ తెలిపారు.ఈ సందర్భంగా అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పనికిరాని వ్యక్తులు అమెరికా రావొద్దని, హెచ్1బి అప్లికేషన్ ఫీజు పెంచే సమయంలో ఘాటు- విమర్శలు చేశారు. ఐటి కంపెనీలు అమెరికన్లనే నియమించుకోవాలని, పనికి రాని వ్యక్తులను అమెరికాలోకి రావడాన్ని ఆపేయాల్సిందేనని హోవర్డ్ స్పష్టం చేశారు. హెచ్1బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులే ఉండడంతో హోవర్డ్ వ్యాఖ్యలు వారినే అవమానించే విధంగా ఉన్నాయని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### వీసా ధరలు విపరీతంగా పెంపు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20( వెలుతురు):**

హెచ్ -1 బి వీసా దరఖాస్తుల వార్షిక రుసుము లక్ష డాలర్లకు విధించాలనే అమెరికా నిర్ణయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఇది మోడీ ఇటీవల జరుపుకున్న పుట్టినరోజు సందర్భంగా ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అని ఖర్గే అభివర్ణించారు. 'మీరందుకున్న రిటర్న్ గిఫ్టలతో భారతీయులు బాధపడుతున్నారు. మీ అబ్కి బార్ ట్రంప్ సర్కార్ ప్రభుత్వం నుండి ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్. హెచ్ 1- బి వీసా లక్ష డాలర్ల పెంపు వల్ల భారతీయ టెక్ కార్మికులను తీవ్రంగా దెబ్బతీసింది. అమెరికాలో హెచ్ -1బి వీసా హోల్డర్లలో 70 శాతం మంది భారతీయులే' అని ఖర్గే శనివారం తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత జాతీయ ప్రయోజనాలే అత్యున్నతమైనవి. బేర్ హగ్స్, హాలో నినాదాలు, మోడీ.. మోడీ అని జపించేలా చేయడం విదేశాంగ విధానం కాదు. విదేశాంగ విధానం అంటే.. మన జాతీయ ప్రయోజనాలను కాపాడడం. భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచడం. జ్ఞానం, సమతుల్యతతో స్నేహాలను నడిపించడం. దీనిని మన దీర్ఘకాలిక స్థితిని దెబ్బతీసే ప్రమాదం ఉన్న ఉపరితల ధైర్యసాహసాలకు తగ్గించలేము' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

పెహల్గామ్ దాడి సందర్భంగా భారత్ తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ సమయంలో.. భారత్ - పాకిస్తాన్‌ల మధ్య యుద్ధాన్ని తానే ఆపినట్లు- ట్రంప్ పదేపదే చెబుతున్నారు. భారత్ ఎగుమతులపై 50 శాతం సుంకాలు విధించారు. దీంతో దాదాపు పది రంగాల్లో భారత్ 2.17 లక్షల కోట్ల డాలర్లు నష్టపోయినట్లు- అంచనా వేయబడిందని ఖర్గే పోస్టులో పేర్కొన్నారు. భారతీయ అవుట్‌సోర్సింగ్‌ను లక్ష్యంగా చేసుకుని చాబహార్ పోర్టు మినహాయింపు ఎత్తివేయడతో మన వ్యూహాత్మక ప్రయోజనాలకు నష్టం వాటిల్లింది. భారతీయ వస్తువులపై వందశాతం సుంకం విధించాలని ఇయు ఇచ్చిన పిలుపు కూడా అంతే అని ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శించారు.

# దేవుడి భూములపై లీగల్ ఫైట్ గట్టిగా చేయండి

విషయంలో న్యాయవాదులతో ప్రతి ఆరు నెలలకొక సారి సమావేశం పెట్టి స్టేటస్ చెప్పాలని మంత్రి సురేఖ, ఎండోమెంటు శాఖ అధికారులను ఆదేశించారు. దేవుడి భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెట్టాల్సిన అవసరం ఉందని మంత్రి నొక్కి చెప్పారు. ఎండోమెంటు భూముల అన్యాక్రాంతానికి సంబంధించి కేసుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఎండోమెంటు ప్లీడర్ల పనితీరుపై మంత్రి సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దేవుడి భూములు కాపాడటంలో ఎందుకు జాప్యం జరుగుతుందని నిలదీశారు. తన ముందు వాదించినట్టు ఇక్కడ కోర్టులో వాదించలేకపోతున్నారని మంత్రి అడిగారు. ఈ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, యాదగిరిగుట్ట ఈవో వెంకటరావు, కమిషనర్లు క్రిష్ణ ప్రసాద్, క్రిష్ణవేణి, ఎండోమెంటు శాఖ గవర్నమెంటు ప్లీడర్(జీపీ) బీఎం నాయక్, ఏజీపీ శైలజ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. దేవుడి భూములు కాపాడటంలో లీగల్ టీం పాత్ర చాలా కీలకమైందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తాను దేవాదాయ శాఖ మంత్రి అయి రెండు సంవత్సరాలు అయిందని... ఇప్పటికీ కేసులు ఏం గెలిచామో తెలియడం లేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే, ఇప్పటివరకు ఎన్ని కేసులు గెలిచామో వివరించాలని చెప్పారు. అసలు కేసుల విషయంలో అప్డేట్ కోసం అడిగితే%ా% డిపార్టుమెంటులో ఎవరు చెప్ప లేకపోవడం... న్యాయ విభాగం అప్‌డేట్ చేయకపోవడం ఏంటని మంత్రి ప్రశ్నించారు. మన దేవుడి భూములు మనం దక్కించుకోవాలన్నారు. దూరదృష్టితో కేసులు పరిష్కరించుకోవాలన్నారు. ఏ కేసుల మీద న్యాయ పోరాటం చేశారో... వాటిని పరిష్కరించడంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురయ్యాయో మంత్రి సురేఖ న్యాయ వాదులను అడిగారు. అయితే, మంత్రి ప్రశ్నకు సమాధానంగా.. 2002 నుంచి 2025 వరకు 1,500 కేసులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ కాల వ్యవధిలో 543 కోర్టు కేసులను డిస్పోజ్ చేసినట్టు ప్రభుత్వ ప్లీడర్లు వివరించారు. కేసుల్లో పురోగతికి సంబంధించిన అంశాలు, జడ్జిమెంట్ కాపీ ఎండోమెంటు శాఖ సెక్రటరీకి అందజేయాలని సూచించారు. ఎండోమెంటు డిపార్టుమెంటుకు సంబంధించిన కేసుల్లో రీట్ పడిన దగ్గరి నుంచి కేసు పూర్తయ్యేవరకు ఎలా ముందుకు వెళుతున్నది వివరించాలని చెప్పారు. ఎండోమెంటు భూములు కాపాడటంలో వారిదే కీలక పాత్ర గుర్తు చేశారు. ఎండోమెంటు ట్రిబ్యూనల్ అపాయింట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రస్టీలకు సంబంధించిన కేసుల్లో గట్టిగా వాదించాలని మంత్రి నొక్కి చెప్పారు. ఆర్కియాలజీ డిపార్టుమెంటు దగ్గర వివరాలు సేకరించాలని%ా% ఆ సమాచారంను సాక్ష్యంగా తీసుకోని వెళ్ళాలన్నారు. అందుకోసం ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ నియమించాలని చెప్పారు. దైవ చింతన కల్గిన వ్యక్తులు ఈ పనిలో నిమగ్నమైతే మంచిదని గుర్తు చేశారు. ఇంట్రిమ్ ఆర్డర్స్‌లో పురోగతి విషయంలోనూ మంత్రి, అధికారులు న్యాయ నిపుణులను అడిగారు. ఇట్రిమ్ ఆర్డర్స్ విషయంలో తమ డిపార్టుమెంటును అలర్ట్ చేయకపోతే ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎండోమెంటు ఉన్నతాధికారులు లేవనెత్తడంతో... వాటిని ఎప్పటికప్పుడు ఎదుర్కోవడానికి ఒక మెకానిజం ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అందుకు ఏం చేస్తే బాగుంటుందో తరువాతి సమావేశంలో తెలపాలన్నారు. ఎండోమెంటు కేసుల్లోని కంటెప్ట్ ఆఫ్ కోర్టు అంశాలు తీవ్రంగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. వీటి విషయంలో గౌరవ హైకోర్టులను పిలిచేదాకా ఎందుకు తీసుకెళ్ళాలని మంత్రి అడిగారు.

ఈ విషయంలో న్యాయ విభాగ టీం, వారి కింద వ్యవస్థ సరైన టైంలో ఎండోమెంటు ఉన్నతాధికారులను అలర్ట్ చేస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. భూములకు సంబంధించిన అంశాలు, టెంపుల్ ఎంప్లాయిస్ సర్వీసు వ్యవహారాలు కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అప్పుడే మన డిపార్టుమెంటుకు అనుకూలంగా వస్తాయని తెలిపారు. అయితే, వచ్చిన ఆర్డర్స్ ను అమలు పరిచేందుకు కూడా ఒక వ్యవస్థ ఉండాలని మంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని మంత్రికి చెప్పగా... అందుకు కావాల్సిన పనులు చేయాలన్నారు. సివిల్ సప్లయ్ డిపార్టమెంటులో ఉన్న మాదిరిగా ఉండాలన్నారు. కౌంటర్లు వేయడంలో కూడా ఏమాత్రం నిర్లక్ష్యం వహించొద్దన్నారు. కింది స్థాయి ఈవోలు కూడా అందుకు సహకరించాలన్నారు. ఎవరైనా సహకరించకపోతే ఎండోమెంటు సెక్రటరీ దృష్టికి తీసుకురావాలన్నారు. దేవుడి భూముల జోలికిస్తే పీడీ యాక్టులు పెట్టేందుకు వెనకాడొద్దని అధికారులకు చెప్పారు. ఎండోమెంటు చట్టం మీద అధికారులకు ట్రైనింగు క్లాసులు నిర్వహించాలని మంత్రి చెప్పారు. జిల్లాకో లీగల్ ఆఫీసుర్ను నియమించాలని అన్నారు. హైకోర్టుకు కూడా లైజన్ ఆఫీసర్ ను నియమించాలని ఈవోల నుంచి ఒకరు ఉండాలని న్యాయ విభాగ టీం సూచించగా మంత్రి అనుమతించారు. వెంటనే అందుకు సంబంధించిన ప్రపోజల్ తనకి పంపించాలని పేర్కొన్నారు.

## ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

ంబాలకు సన్నబియ్యం అందించామని అన్నారు. 41 వేల రేషన్ కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు మహారాణులుగా ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. గతంలో డబ్బుల కోసం మగవారిపై ఆధారపడే పరిస్థితి ఉండేది. మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు- చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుంటే.. భారత రాష్ట్ర సమితి ఈ పథకాన్ని అగౌరవపరుస్తూ మహిళలపై విమర్శలు చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వివేక్‌ల సహకారంతో తెలంగాణ మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ. ఇందిరమ్మ కాలంలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఉక్కుమహిళగా నిలిచిన ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ - ఇద్దరూ మహిళల సాధికారతకు ప్రతీకలని అన్నారు.గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. నేడు ప్రతి ఏడాది 25 వేల కోట్ల బ్యాంకు రుణాలు మహిళలకు ఇస్తున్నాం. ఆ రుణాలతో మహిళలు పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీ-న్లు, సోలార్ ప్లాంట్లు- ఏర్పాటు- చేస్తున్నారు. మహిళల ద్వారా నడిచే వ్యాపారాలు కోట్లలో ఆదాయాన్ని రాబడుతున్నాయని సీతక్క వివరించారు. నారాయణపేట మహిళా సంఘం ఆరు నెలల్లోనే 13.80 లక్షల ఆదాయం సంపాదించిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో 35 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల ద్వారానే నడుస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా.. ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలను ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులుగా చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్‌లు కూడా మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తున్నారు. దీంతో వారికి ఏటా 30 కోట్ల ఆదాయం వస్తోంది. మహిళా సంఘ సభ్యుల కోసం 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా కల్పించాం. ఇప్పటి వరకు 40 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించాం అని వివరించారు. బీఆర్‌ఎస్ మహిళలతో దుర్మార్గంగా వ్యవహరించింది. మహిళల 1,800 కోట్ల పొదుపు డబ్బులను కూడా మింగేసింది. నాసిరకం బతుకమ్మ చీరలు ఇచ్చి మహిళలను అవమానపరిచిందన్నారు. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం పై తప్పుడు వీడియోలు సృష్టించి మోసం చేయాలని చూస్తోంది. బతుకమ్మ పండుగను రాజకీయాలతో కలుషితం చేస్తోంది. మహిళలు ఇకపై మోసపోవద్దని ఆమె పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి మహిళా సంఘం ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆర్థికంగా నిలబెడతాం. మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది, దేశం బలంగా ఉంటుంది. కాబట్టి మహిళలందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలని సీతక్క అన్నారు.

## రౌడీయిజం చేస్తామంటే ఊరుకునేది లేదు



నిత్యావసర ధరలు అందుబాటులోకి వచ్చాయని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని చెప్పారు. చెత్త పన్ను తొలగించడంతోపాటు- చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తామని తెలిపారు. ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడులో రౌడీయిజాన్ని అణచివేస్తానని చెప్పుకొచ్చారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా తొలగిస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. పాత వస్తువులు ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులు ఇస్తామని, త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తామని అన్నారు. ఆరోగ్య బీమాకు సాంకేతిక సాయం చేసేందుకు బిల్ గేట్స్ ముందుకొచ్చారని, 2047 కల్లా రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు వేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, పక్కనే నాగార్జున సాగర్ ఉన్నా మాచర్లకు తాగునీటి సమస్య ఉందని అన్నారు. కేంద్రంతో మాట్లాడి చిల్లీ బోర్డు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని, వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం బాగా తగ్గాలని అధికారులకు సూచించారు. యూరియా వల్ల వ్యాధులు పెరుగుతాయని.. పంజాబ్ పరిస్థితి చూశామని, మాచర్లకు వందపడకల ఆస్పత్రి మంజూరు చేస్తున్నానని వెల్లడించారు. పల్నాడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, ఇప్పుడు మాచర్లకు ఎవరైనా స్వేచ్ఛగా వచ్చే పరిస్థితి కల్పించామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ. వేలు ఇస్తున్నామని అన్నారు.మీ ఇళ్ల వద్దకు వాహనాలు పంపిస్తామని..పాత వస్తువులు ఇవ్వండని, విశాఖ, గుంటూరులో వేస్ట్ టు- ఎనర్జీ ప్లాంట్లు- ఉన్నాయని అన్నారు. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో ఎ÷-లాంట్లు- నిర్మిస్తామని, సంజీవని ప్రాజెక్టు ప్రారంభించబోతున్నామని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా అందరికీ రూ. 2.5 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నామని, పేదవారికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టిఆర్ వైద్యసేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందజేస్తామని అన్నారు. మాచర్లను మోడల్ మున్సిపాలిటీ-గా మారుస్తామని, పశువులకు హాస్టళ్లు నిర్మిస్తామని.. అన్నింటిని అక్కడికే తరలిస్తామని చెప్పారు. పశువులకు షెడ్లు కట్టిస్తామని.. గడ్డి అక్కడికే పంపిస్తామని, పల్నాడు జిల్లాలో పేదరికం తగ్గేందుకు ప్రత్యేక నిధులు ఇస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో మాచర్లలో ప్రజాస్వామ్యం లేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మాచర్లలో చాలా అరాచకాలు జరిగాయని.. అన్నీ చూశామని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో మాచర్లలో స్వాతంత్ర్యం వచ్చిందన్న ఆనందం ప్రజల్లో ఉందని తెలిపారు. గతంలో ఆత్మకూరు రాకుండా తనను అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికలకు వస్తే దాడులు చేశారని గుర్తుచేశారు. పల్నాడు వైసీపీ నేతలను ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండాలంటూ చంద్రబాబు హెచ్చరించారు. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలపై వైసీపీ నేతలు దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడదామని పిలుపునిచ్చారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఇస్తున్నామని ప్రకటించారు. కొందరు మాటలు మాత్రమే చెబుతారని.. తాము చేతల్లో చూపిస్తామని స్పష్టం చేశారు. అందరికీ ఆదాయం పెరగాలనేదే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. చెత్త నుంచి పెద్దఎత్తున సంపద సృష్టించే అవకాశం ఉందని.. త్వరలోనే రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో వేస్ట్ టు- ఎనర్జీ ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేస్తామని వివరించారు. జూన్ 26వ తేదీకి ఏపీ మొత్తం ఎ÷-లాస్టిక్ రహితంగా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## పోలీసులు ప్రజా సేవలో క్రమశిక్షణ, నిబద్ధతో పనిచేయాలి

**- తూప్రాన్ పోలీసుల పరేడ్ ను పరిశీలించిన డీఎస్పీ నరేందర్ గౌడ్**



**తూప్రాన్, వెలుతురు సెప్టెంబర్ 20:**
పోలీసులు ప్రజా సేవలో క్రమశిక్షణ, నిబద్ధతో పనిచేయాలని, విధి నిర్వహణలో మరింత నాణ్యత కలిగి ఉండాలనీ తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ సూచించారు. తూప్రాన్ పట్టణంలోని సెంట్ ఆర్నాల్డ్ స్కూల్ లో శనివారం ఉదయం తూప్రాన్ పోలీసులు ప్రత్యేక పరేడ్ నిర్వహించడాన్ని డీఎస్పీ పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ డీఎస్పీ గారు పరేడ్‌ను పరిశీలించి, సిబ్బంది క్రమశిక్షణను గమనించారు. అనంతరం విధుల నిర్వహణలో మరింత నాణ్యత సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై విపులంగా సూచనలు అందించారు. తూప్రాన్ లో నిర్వహించిన పెరేడ్ తో పోలీసుల క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, డ్రెస్ కోడ్ పరిశీలించారు. పోలీసులు చేసే పెరేడ్ తో సిబ్బందిలో ఆత్మస్థైర్యం, ఫిట్నెస్, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ ను పెంచుతాయని పేర్కొన్నారు. పోలీసులందరూ ప్రజా సేవలో క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేయాలని డీఎస్పీ నరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ రంగ కృష్ణ, ఎస్సైలు శివానందం, యాదగిరి తోపాటు తూప్రాన్ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భైరన్ పల్లి గ్రామాన్ని విర భైరన్ పల్లి గా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన ఎంపీ చామల

**హైదరాబాద్ వెలుతురు 20 సెప్టెంబర్:**



సిద్దిపేట జిల్లాలోని దూల్మిట్ట మండలంలోని భైరన్ పల్లి గ్రామాన్ని వీర భైరన్ పల్లిగా మార్చాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శనివారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు, ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. ఇటీవల జరిగిన సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ వియోచన దినోత్సవం సందర్బంగా భైరన్ పల్లి గ్రామంలోని రజాకార్ల దాడిలో విరోచితంగా పోరాడి అమరులైన వారి కి నివాళు లర్పించి రూ, 10 లక్షలు స్తూపం, బురుజు అభివృద్ధి కోసం ఇవ్వగ గ్రామ ప్రజల కొరికా మేరకు భైరన్ పల్లి గ్రామాన్ని విర భైరన్ పల్లి గ్రామంగా పేరు మార్చాలని తమ దృష్టికి తీసుకురాగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెల్లి గ్రామ ప్రజల కోరిక నెరవేర్చే విధంగా కృషి చేస్తానని గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ పేర్కొన్నారు. ఈ సందర్బంగా సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డీ వివరిస్తూ.. మనకు 1947 ఆగస్టు 27న సిద్ధిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, బైరాన్‌పల్లి గ్రామంలో జరిగిన విషాదకరమైన మరియు చారిత్రాత్మక సంఘటనను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్టు పేర్కొన్నారు. ఇది తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయాలలో ఒకటిగా మిగిలిపోయిందని తెలిపారు. నిజాం పాలనలో, రజాకార్లు దారుణాలకు పాల్పడ్డారని, డబ్బు వసూలు చేయడమే కాకుండా అమాయక గ్రామస్తులను వేధించారని గుర్తుచేశారు. ఈ దురాగతాలను ఎదిరించి తమ గ్రామాన్ని రక్షించుకోవడానికి బైరన్‌పల్లి ప్రజలు ఒక రక్షణ బృందాన్ని ఏర్పాటు చేసారని, ప్రతీకారంగా, రజాకార్లు గ్రామాన్ని ఐదుసార్లు చుట్టుముట్టి క్రూరమైన దాడులకు దిగారని చెప్పుకొచ్చారు. చివరి దాడిలో, దాదాపు 1,200 మంది రజాకార్లు గ్రామంపై దాడి చేసి, 126 మంది అమాయక గ్రామస్తులను నిర్దాక్షిణ్యంగా ఊచకోత కోశారని తెలిపారు. ఈ దాడిలో మహిళలు కూడా తీవ్ర దారుణాలకు గురయ్యారన్నారు. ఈ ఊచకోతను ఆ సమయంలో జలియన్ వాలాబాగ్ విషాదం కంటే భయంకరమైనదిగా అభివర్ణించారు. బైరన్‌పల్లి గ్రామస్తుల ప్రతిఘటన మరియు త్యాగం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ధైర్యానికి చిహ్నంగా నిలుస్తాయి. గ్రామస్తుల అత్యున్నత త్యాగం మరియు పరాక్రమానికి గుర్తింపుగా, అమరవీరుల వీరోచిత వారసత్వాన్ని రాబోయే తరాలకు గుర్తుంచుకునేలా గ్రామం పేరును అధికారికంగా "వీర బైరన్ పల్లి"గా మార్చాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డీ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని అభ్యర్థించగా ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డీ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు.

## రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:**
తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా, సాంప్రదాయ సౌందర్యానికి ప్రతి రూపంగా, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ సందర్భంగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. మన తల్లులు, అక్కాచెల్లెళ్లు భక్తి శ్రద్ధలతో అలంకరించే బతుకమ్మలు కేవలం పూల సమాహారమే కాదు... అవి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సామూహిక జీవన సౌందర్యానికి సజీవ రూపమని పేర్కొన్నారు. బతుకమ్మ పూలతో ప్రకృతిని ఆరాధించడం, గౌరమ్మను సత్కరించడం, సోదరీమణులు కలసి పాడుతూ, ఆడుతూ జరుపుకోవడం తెలంగాణ సంస్కృతి ప్రత్యేకతను ప్రతిబింబిస్తాయన్నారు. బతుకమ్మలో ఉపయోగించే ప్రతి పువ్వుకీ ప్రత్యేకమైన ఔషధ గుణాలు ఉంటాయని...తిరొక్క పూలతో ప్రకృతి మాతకు కృతజ్ఞత చాటే పండగ బతుకమ్మ అని కొనియాడారు. ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఇంటిని సంతోషాలతో నింపాలని, మన తెలంగాణ తల్లికి మరింత కీర్తి చేకూర్చాలని ఆకాంక్షించారు.

## "బతుకమ్మ యంగ్ ఫిల్మ్‌మేకర్స్ ఛాలెంజ్" పోటీల్లో పాల్గొని మీ ప్రతిభను చాటండి

**సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**యువ కళాకారులు తమలోని సృజనాత్మకతను ప్రపంచానికి చాటే ఈ మహత్తర అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన మంత్రి**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:**
తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ ఆద్వర్యంలో ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న "బతుకమ్మ యంగ్ ఫిల్మ్‌మేకర్స్ ఛాలెంజ్" బ్రోచర్, పోస్టర్‌లను రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, కళారూపాలు, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వీడియోలను రూపొందించి, యువ కళాకారులు తమలోని సృజనాత్మకతను ప్రపంచానికి చాటే ఈ మహత్తర అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోటీలో పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన %ఖీణజ% చైర్మన్ దిల్ రాజును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్ళేందుకు, యువ కళాకారుల ప్రతిభ వెలుగులోకి తెచ్చేందుకు ఈ పోటీ సరైన వేదిక కానుందని మంత్రి పేర్కొన్నారు.

**"బతుకమ్మ యంగ్ ఫిల్మ్‌మేకర్స్ ఛాలెంజ్" పోటీ వివరాలు:**
ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం (మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ తదితరాలు), తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల పోటీలు ఉంటాయి.
షార్ట్ ఫిలిమ్స్ నిడివి 3 నిమిషాలకు, పాటల వ్యవధి 5 నిమిషాలకు మించి ఉండకూడదు.

**పోటీలకు సంబంధించిన అర్హతలు:**
1. ఈ పోటీలో పాల్గొనే వారందరూ 40 ఏళ్ళ లోపు వయసు కలిగి ఉండాలి.
2. 4కే రిజల్యూషన్ కలిగి ఉండాలి.
3. షార్ట్ ఫిల్మ్/ వీడియో సాంగ్స్ ఏవైనా ఈ పోటీలలో సూచించిన 'థీమ్' ల పైనే ఉండాలి.
4. మీరు చేసిన వీడియోలు గతంలో ఎక్కడా ప్రదర్శించి ఉండకూడదు.
5. బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ కోసమే చిత్రీకరించినవై ఉండాలి

**పోటీల్లో ఎంపికైన థీమ్స్‌కు ప్రథమ**
బహుమతి - రూ.3 లక్షలు
ద్వితీయ బహుమతి - రూ.2 లక్షలు
తృతీయ బహుమతి - రూ.1 లక్ష
కన్సోలేషన్ బహుమతి - రూ. 20 వేలు (అయిదుగురికి) ఇవ్వడంతో పాటు విజేతలందరికీ ప్రశంసా పత్రం, జ్ఞాపిక ప్రదానం చేస్తారు. నిర్దేశిత గడువులోగా వచ్చిన ఎంట్రీలను నిపుణులతో కూడిన జ్యూరీ వీక్షించి వివిధ కేటగిరీలలో ఎంపికలు పూర్తి చేస్తుంది.
ఎంట్రీలను ఈ కింది మెయిల్ ఐడీ youngfilmmakerschallenge@gmail.com లేదా వాట్సాప్ నెంబర్ - 8125834009 (WhatsApp Only)కు పంపాలి. ఎంట్రీలను పంపించేందుకు తుది గడువు సెప్టెంబరు 30, 2025.

## యూరియా సరఫరాలో సానుకూలంగా స్పందించిన కేంద్రం

- **మంత్రి అభ్యర్థనతో సెప్టెంబర్ నెలలో రాష్ట్రానికి అదనంగా 1.17 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపులకు కేంద్రం ఆమోదం**
- **అదనంగా కేటాయించిన యూరియాలో 60,000 మెట్రిక్ టన్నులు రవాణాలో ఉండగా, మరో 50,000 మెట్రిక్ టన్నులు వచ్చే వారంలోగా రాష్ట్రానికి చేరుకునే అవకాశం**
- **ఈ నెలలో ఇప్పటివరకు 1.44 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:**
రాష్ట్రంలోని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం యూరియా సరఫరాల కోసం నిరంతరం కృషి చేస్తూ వస్తోంది. ముఖ్యంగా రబీ పంటల సాగు కూడా ఆరంభం అవుతున్న ఈ సమయంలో రైతులకు అవసరమైన యూరియా సరఫరా లో లోపం కలగకుండా చూసే చర్యలను ప్రభుత్వం ఎప్పటి మాదిరిగానే ప్రాధాన్యతగా తీసుకుంటోంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిరంతర వినతులు, ఢిల్లీ వెళ్లి ప్రత్యక్షంగా మంత్రులను పలుమార్లు కలసి చేసిన అభ్యర్థనలకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. సెప్టెంబర్ నెలలో రాష్ట్రానికి మొత్తం 1.17 లక్షల మెట్రిక్ టన్నుల ఇంపోర్టెడ్ యూరియా కేటాయింపును కేంద్రం ఆమోదించింది. ఈ కేటాయింపులో భాగంగా కాకినాడ, విశాఖపట్నం, గంగవరం, మంగళూరు, జైగడ్, కృష్ణపట్నం వంటి ప్రధాన నౌకాశ్రయాల ద్వారా యూరియా రాష్ట్రానికి చేరుతుంది. ఇందులో కాకినాడ నుండి 15,900 మెట్రిక్ టన్నులు, విశాఖపట్నం నుండి 37,650 మెట్రిక్ టన్నులు, గంగవరం నుండి 27,000 మెట్రిక్ టన్నులు, మంగళూరు నుండి 8,100 మెట్రిక్ టన్నులు, జైగడ్ నుండి 16,200 మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం నుండి 13,000 మెట్రిక్ టన్నులు సరఫరా అవుతున్నాయి. ఇప్పటికే సెప్టెంబర్ 1 నుండి రాష్ట్రానికి 1.44 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయ్యింది. కేంద్రం అదనంగా కేటాయించిన ఇంపోర్టెడ్ యూరియాలో ప్రస్తుతం 30,000 మెట్రిక్ టన్నులు లోడింగ్‌లో ఉండగా, రాబోయే వారంలో మరో 50,000 మెట్రిక్ టన్నులు లోడింగ్ పూర్తి కానున్నాయి. అలాగే 30,000 మెట్రిక్ టన్నులు ఇప్పటికే ట్రాన్సిట్‌లో ఉన్నాయి. ఈ సరఫరా వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. రాష్ట్రానికి యూరియా సరఫరా చేసే ప్రధాన వనరుల్లో రామగుండం ఎరువుల కర్మాగారం కీలకమైనది. గత 90 రోజులుగా ప్లాంట్ షట్‌డౌన్ కారణంగా ఉత్పత్తి నిలిచిపోయింది. ఈ పరిస్థితి రాష్ట్ర రైతులకు అంతరాయం కలిగించకుండా ఉండేందుకు రాష్ట్ర మంత్రి స్వయంగా కేంద్ర రసాయనాల మంత్రిని, కార్యదర్శిని కలుసుకుని రామగుండం యూనిట్‌ను త్వరితగతిన పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్రం సానుకూలంగా స్పందించింది. "రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎరువుల కొరత లేకుండా, సాగుకు ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు అవసరమైన ప్రతి చర్యను తీసుకుంటోంది. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు ప్రభుత్వం కేంద్రంతో సమన్వయం చేస్తూ ఉంటుంది" అని మంత్రి తెలిపారు.

## అన్నదానం కన్నా గొప్ప దానం మరొకటి లేదు.

**దేవుడిని నమ్మే వ్యక్తుల్లో నేను మొదటివాడిని**

**టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**

**నిజామాబాద్ వెలుతురు 20 సెప్టెంబర్:**
ఎస్‌జీఎస్ పద్మావతి నిత్య అన్నదాన ఇందూరు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ భక్తులకు అన్నదానం వడ్డిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ ఆకలితో ఎవరూ ఉండకూడదనే సంకల్పంతో ఈ అన్నదానం ప్రారంభమైంది. అన్నదానం కన్నా గొప్ప దానం మరొకటి లేదు. దేవుడిని నమ్మే వ్యక్తుల్లో నేను మొదటివాడిని. దేవుని ఆశీస్సుల వలననే నేను ఈ స్థాయికి చేరుకున్నాను. నా వంతుగా ట్రస్ట్ కి ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయలు విరాళం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ "సేవా దృక్పథంతో అన్నదానం కొనసాగించటం పేదల ఆకలి తీర్చే మహాదానం. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు తోడ్పాటు అందించాలి. ట్రస్ట్ సభ్యులు అవసరం ఉన్నప్పుడు ప్రజలకు అండగా నిలుస్తారని నమ్ముతున్నాను. నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇందూరు ట్రస్ట్



సభ్యులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను" అని తెలిపారు. అలాగే స్థానిక ఆలయంలో జరుగుతున్న అన్నదాన సేవలు, ఆలయ అభివృద్ధి తదితర అంశాలపై స్థానిక ఎమ్మెల్యేతో చర్చిస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారితో కూడా మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి జనరల్ సెక్రటరీ రాం భూపాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సంపాదకీయం.. పిచ్చోడి చేతిలో రాయిలా.. ట్రంప్ నిర్ణయాలు !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో అధికారం..పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అని అమెరికన్‌లే ఆందోళన చెందుతున్నారు. ఎందుకు ఓటేశామా..అని అమెరికన్ల తో పాటు ఎన్నారైలు కూడా నెత్తీనోరు బాదుకుంటున్నారు. ఎందుకటే ట్రంప్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారో తెలియడం లేదు. ఇలాంటి నిర్ణయాలతో విదేశీయులతో పాటు, అమెరికన్లు కూడా తీవ్ర ప్రభావానికి లోనవుతున్నారు. ప్రధానంగా ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి. ఉపాధి దక్కడం లేదు. విదేశీయులపై ఆంక్షల వల్ల, ట్రంప్ సుంకాల వల్ల అమెరికా ఆర్థిక పరిస్థితి దిగజారిపోతోంది. ఎప్పుడు మాంద్యం ముంచుకొస్తుందో అన్న భయం వెన్నాడుతోంది. తాజాగా హెచ్1 బి వీసాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై టెక్‌ కంపెనీలు సైతం ఆందోళనచెందుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు



చెల్లించాలి. ఇది అమలు సాధ్యమా కాదా అన్నది ఓ నాలుగైదు రోజుల్లో తేలనుంది. అయితే ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా అమెరికాలో ఉద్యోగావకాశాలు కూడా సన్నగిల్లుతున్నాయి. అమెరికా కార్మిక శాఖ గణాంకాల ప్రకారం ... గత నెలలో వ్యవసాయేతర ఉద్యోగ నియామకాలు అంచనాల కంటే తగ్గి 22 వేలకు పరిమితమయ్యాయి. అదే సమయంలో నిరుద్యోగిత రేటు- 4.2 శాతం నుంచి 4.3 శాతానికి పెరిగింది. అంతేకాదు, మే, జూన్ నెలలకు విడుదల చేసిన ఉద్యోగ గణాంక అంచనాలను కూడా భారీగా తగ్గించింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఒత్తిడిలో ఉందనడానికి ఇది సంకేతమని విశ్లేషకులు అంటున్నారు. ట్రంప్ సుంకాలు అమెరికన్ కార్పొరేట్ కంపెనీల లాభాలపైనా ప్రభావం చూపనున్నాయని, దాంతో కంపెనీలు వ్యయ నియం త్రణపై దృష్టి సారిస్తాయని, పర్యవసానంగా అక్కడి జాబ్ మార్కెట్ మరింత బలహీనపడే అవకాశాలు న్నాయని జాండీ వివరించారు. అమెరికాకు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందని ప్రముఖ ఆర్థిక రేటింగ్ కంపెనీ మూడీస్ చీఫ్ మార్క్ జాండీ హెచ్చరించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న విధాన నిర్ణయాలే ఇందుకు కారణమని ఆరోపించారు. ఇటీవల ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌లు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. టారిఫ్‌లు ఆయా దేశాలతో పాటు- అమెరికాపైనా ప్రభావం చూపిస్తాయని, దీనికితోడు ట్రంప్ అనుసరిస్తున్న వలస విధానం ఉద్యోగ నియామకాలను నెమ్మదించేలా చేసిందని చెప్పారు. ఫెడరల్ రిజర్వ్ విషయంలో ట్రంప్ నిర్ణయాల ప్రభావం వ్యాపార రంగంపై భారీగా ఉందని, పెట్టు-బడులు మందగించాయని వివరించారు. వీటన్నింటి ఫలితంగా అమెరికా ఆర్థికవృద్ధి నెమ్మదించడంతో పాటు- ద్రవ్యోల్బణం పెరుగుతోందని జాడీ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఆర్థిక మందగమనం లక్షణాలు ఇంకా బయటపడనప్పటికీ నిర్మాణ రంగంతోపాటు- ఉత్పాదక రంగంలో సూచనలు కనిపిస్తు న్నాయని అన్నారు. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌ల ప్రభావం అమెరికాలోని వినియోగదారుడిపై ఇంకా పూర్తిస్థాయిలో కనిపించడంలేదని జాడీ తెలిపారు. ఈ సందర్భంగా మదుపరులను జాడీ హెచ్చరిస్తూ ఆర్థిక మాంద్యంలో ఏ స్టాక్ కూడా సురక్షితం కాదని సూచించారు. యూఎస్ జీడీపీలో మూడోవంతు అంటే 33.33 శాతం ఇప్పటికే తిరోగమనంలోకి జారుకుందని జాండీ తెలిపారు. రాష్ట్రాలవారీగా చూస్తే, వ్యోమింగ్, మోంటానా, మిన్నెసోటా, మిస్సిస్సిప్పీ, కాన్సాస్, మసాచుసెట్స్‌కు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఉద్యోగాలకు భారీగా కోతపెట్టడంతో వాషింగ్టన్ డీసీ కూడా ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటోందని అన్నారు. 2008లో అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని ముందే అంచనావేసిన ఆర్థికవేత్తల్లో జాండీ ఒకరు. ఆ సంక్షోభం అమెరికాతో పాటు మొత్తం ప్రపంచాన్ని కుదిపేసిన సంగతి విదితమే. అమెరికాలో ధరలు, ముఖ్యంగా నిత్యావసరాల రేట్లు- మళ్లీ పెరుగుతున్నా యని.. త్వరలోనే అందుకోలేని స్థాయికి ధరలు ఎగబాకవచ్చని జాండీ అన్నారు. తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నా యన్నారు. ధరాభారం కారణంగా అమెరికన్ల కొనుగోలు శక్తి కూడా తగ్గిందని, వినియోగదారుల వ్యయ వృద్ధి 2008-09 ఆర్థిక సంక్షోభ కాలం నాటి కనిష్ఠ స్థాయికి జారుకుందన్నారు. ఈ జూలై లో అమెరికాలో వినియోగదారు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం మరో 0.2 శాతం పెరిగి 2.7 శాతానికి చేరుకుంది. వచ్చే ఏడాదికాలంలో సూచీ 4 శాతానికి ఎగబాకవచ్చని జాండీ అంచనా వేశారు. తత్ఫలితంగా అమెరికన్ల కొనుగోలు శక్తి మరింత తగ్గిపోవచ్చని జాండీ వివరించారు. వరుసగా రెండు త్రైమాసికాల పాటు జీడీపీ వృద్ధి రేటు క్షీణిస్తే ఆ దేశం ఆర్థిక మాంద్యంలోకి జారుకున్నట్లు గా పరిగణిస్తారు. ట్రంప్ సుంకాల యుద్ధం ఫలితంగా ... ఈ ఏడాది తొలి త్రైమాసికం జనవరి-మార్చి లో అమెరికా జీడీపీ 0.50 శాతం క్షీణించగా.. రెండో త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో మాత్రం 3.3 శాతం వృద్ధిని నమోదు చేయగలిగింది. ప్రస్తుతం అమెరికా పరిస్థితి చావుతప్పి కన్ను లొట్టబోయినట్లుగా ఉంది. పెరుగు తున్న ధరలు, సుంకాలతో పెరిగిన వాణిజ్య అనిశ్చితి, తగ్గుతున్న కొనుగోళ్లు ముందుందు త్రైమాసికాల్లో ఆ దేశ జీడీపీని మాంద్యంలోకి నెట్టవచ్చునని తెలుస్తుంది. తాజా నిర్ణయాలు మరింత సంక్షోభానికి కారణం అవుతాయని అంటున్నారు. విదేశ నిపుణులు ముఖ్యంగా భారతీయులు వెళితే అమెరికాలో పనిచేసే వారు కరువవుతారని ఆందోళన చెందుతున్నారు. అయితే ట్రంప్ నిర్ణయాలను అక్కడి చట్టాలు అడ్డుకుంటాయా లేదా అన్నదానిపై ఆధారపడి ఉంటుంది.

## వీసా ఛార్జీల పెంపు నిర్ణయం

- సమర్థించుకున్న అధ్యక్షుడు ట్రంప్
- నిపుణులనే కోరుకుంటున్నామని వెల్లడి




**వాషింగ్టన్,సెప్టెంబర్20( వెలుతురు):**
అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయుల నెత్తిన డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం మరో పిడుగు వేసింది. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. అత్యంత నైపుణ్యం కలిగిన వ్యక్తులే తమ దేశానికి రావాలని కోరుకుంటున్నట్లు- వ్యాఖ్యానించారు. దేశ భద్రతను దృష్టిలోపెట్టుకొనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ చర్యను టెక్ పరిశ్రమ వ్యతిరేకించబోదని చెప్పారు. హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై ట్రంప్ సంతకం చేశారు. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించు కునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది. దీంతో కొత్త హెచ్-1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనా పైనా తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నిర్ణయం సెప్టెంబర్ 21 నుంచి అమల్లోకి వస్తుంది. దీనిని ట్రంప్‌తో సమర్థించారు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసాను తీసుకొచ్చారు. యూఎస్‌లోని -టె-క్నాలజీ కంపెనీలు విదేశీ నిపుణుల కోసం ఇవి జారీ చేస్తాయి. హెచ్-1బీ వీసాదారుల్లో ఇండియా 71 శాతం వాటా కలిగిఉండగా, చైనా 11.7 శాతం వాటా కలిగిఉంది. వీటిని మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. తాజాగా విధించిన ఫీజుతో తీవ్ర స్థాయిలో ఆర్థికభారం పడనుంది. తక్షణమే దీని ప్రభావం 60వేల మంది భారతీయులపై పడనుంది. దాంతో వార్షిక భారం ఆరు బిలియన్ల డాలర్లు (రూ.53వేల కోట్లు-)గా ఉండనుంది. అది పూర్తిస్థాయిలో చూసుకుంటే ఆ మొత్తం రూ.1.8 లక్షల కోట్లకు చేరనుంది. ఇక వ్యక్తిగతంగా చూసుకుంటే.. ఆ భారం మోయలేనంతగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికాలో ఒక మధ్యస్థాయి ఇంజినీర్ సంవత్సరానికి 1,20,000 డాలర్లు సంపాదిస్తే.. అందులో లక్ష డాలర్లు వీసా ఫీజు అంటే.. 80 శాతం జీతం అక్కడే పోతుంది. దీనివల్ల అత్యధిక స్థాయిలో వేతనం పొందేవారు మినహా మిగిలినవారు యూఎస్ వలస వెళ్లడం పెనుభారమే అవుతుంది. ఈ పరిస్థితుల్లో కంపెనీలు విదేశీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకొనేందుకు మొగ్గుచూపకపోవచ్చు. ఇక, అమెరికాలో మాస్టర్స్, పీహెచ్‌డీ పూర్తి చేసిన తర్వాత హెచ్-1బీ వీసాలకు మారే కమ్యూనిటీ-లో కూడా భారతీయులదే ఆధిపత్యం. ఇప్పుడు ఈ పిడుగు లాంటి వార్త వారి కెరీర్ అవకాశాలకు భారీగా గండి కొట్టనుంది.

## మునిసిపల్ కార్మికుడి మార్మోగిన జీవితం - సమాజానికి అర్పించిన సేవ



మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

ఉదయం మూడు గంటలకు అలారం మోగుతుంది. పట్టణం ఇంకా నిద్రలోనే ఉంటుంది. కానీ అప్పటికే నగరపు వీధులు మెల్లగా మెల్లగా చలనం మొదలుపెడతాయి. చీకటి చెదరని ఆ నిశ్శబ్దంలోనే, కూలిన చెత్త, పండు తొక్కలు, పాడైపోయిన వస్తువులు, కాలువలలో నిల్వైన మురికిని తొలగించే యుద్ధం ప్రారంభమవుతుంది. ఈ యుద్ధానికి ఆయుధాలు పెద్దవి కావు ు ఒక ఊడ, ఒక చెత్త బుట్ట, ఒక కఠినమైన మనసు, మరియు సమాజం పట్ల ఉన్న బాధ్యత. ఈ యుద్ధసైనికులు మన మునిసిపల్ కార్మికులు. మనం వారిని పేర్లతో గుర్తించకపోయినా, వారి చెమట చుక్కలతోనే నగరం పరిశుభ్రమవుతుంది.వారి జీవితం ఒకే రకమైన త్యాగం. వర్షం పడినా, ఎండ మండినా, జ్వరం వచ్చినా, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నా, వారు పని ఆపలేరు. ఎందుకంటే ఆ రోజు పని చేయకపోతే వారి కుటుంబానికి అన్నం దొరకదు. పిల్లల కోసం పుస్తకాలు కొనడానికి, బడికి పంపడానికి, రోగి అయిన భార్యకు మందులు తెచ్చిపెట్టడానికి, ఇంటి అద్దె కట్టడానికి వారు శ్రమిస్తారు. కానీ వారి శ్రమకి సమాజం కనీస గౌరవం చూపదు. మన ఇళ్ల ముందు చెత్త తీసుకెళ్తే "నిన్ను రాలేదు, ఆలస్యమైంది" అని తిట్టేస్తాం కానీ ఒక్కసారి "ధన్యవాదాలు" అని చెప్పడం మర్చిపోతాం.
పండుగల ముందు రాత్రి పూటనే వారు చెత్త సేకరించి, వీధులను మెరిపిస్తారు. మరుసటి రోజు మనం అలంకరించిన రోడ్లను చూసి సంతోషిస్తాం. కానీ ఆ మెరుపు వెనుక ఎవరి చెమట ఉందో మర్చిపోతాం. పండుగ రోజున వారికి ఆహ్వానం ఉండదు, వివాహాలకు పిలుపు ఉండదు, పుట్టినరోజుల్లో గుర్తింపు ఉండదు. కానీ చావొచ్చినప్పుడు మాత్రం "పనివాడు" అని గుర్తిస్తారు. ఇదే వారి బతుకులోని అతిపెద్ద అన్యాయం.ఆరోగ్య సమస్యలు కూడా వారి జీవితం విడదీయరాని భాగం. మాస్కులు, గ్లౌవ్స్, బూట్లు, హెల్మెట్లు లేకుండా వారు ప్రమాదకరమైన పరిస్థితుల్లో పని చేస్తారు. కాలువల్లో మునిగిపోవడం, రోడ్డు ప్రమాదాలు, కుక్కల దాడులు, ధూళి వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు ు ఇవన్నీ వారి దినచర్య. ఒకరు గాయపడ్డా, ఒకరు ప్రాణాలు కోల్పోయినా కుటుంబానికి పెద్దగా భరోసా రాదు. కానీ అయినా పని ఆపరు. ఎందుకంటే వారు లేకపోతే పట్టణం చెత్తలో మునిగిపోతుంది.వారి ఇంట్లో మాత్రం పరిశుభ్రత ఉండదు. పేదరికం, వ్యాధులు, అప్పులు, సమాజం చూపే నిర్లక్ష్యం ు ఇవన్నీ వారిని వెంటాడుతాయి. పిల్లల పుట్టినరోజులు ఆనందం కావు, ఎందుకంటే



తల్లిదండ్రులు ఉదయాన్నే రోడ్డుపై పని చేస్తుంటారు. పిల్లలు పాఠశాలకు వెళ్ళేటప్పటికీ తల్లిదండ్రులు చెత్తతో పోరాడుతుంటారు. ఇంత శ్రమ పెట్టినా వారికి తగిన వేతనం సకాలంలో రావడం అరుదు.
ఇలాంటి కార్మికులు సమాజానికి శ్వాసలాంటివారు. ఒక యంత్రంలో చిన్న చక్రం పనిచేయకపోతే యంత్రం ఆగిపోతుంది. అలాగే మునిసిపల్ కార్మికుడు పని ఆపితే సమాజం మొత్తం రుగ్మతలతో కుప్పకూలిపోతుంది. అయినా వారిని సమాజం గౌరవించదు. వారు "చెత్తవాళ్లు" కాదు, "స్వచ్ఛత మిత్రులు". వారిని తక్కువ చేసి చూడడం అంటే మన మానవత్వాన్ని తక్కువ చేసి చూసినట్టే.
ప్రభుత్వం నుంచి కనీసం వారు ఆశించేది వేతనం సమయానికి రావడం, ప్రమాద బీమా ఉండటం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, అవసరమైన రక్షణ పరికరాలు ఇవ్వడం. కానీ ఇవన్నీ మాటల్లోనే ఎక్కువగా ఉంటాయి. సమాజం నుంచి వారు ఆశించేది కేవలం ఒక గౌరవం. ఒక చిన్న "ధన్యవాదాలు" అన్న మాట కూడా వారికి ఎంతో ఆత్మగౌరవం ఇస్తుంది.మునిసిపల్ కార్మికుడి జీవితం మన సమాజానికి ఒక అద్దం. అతను మనం కోరుకునే శుభ్రమైన గాలి, శుభ్రమైన రోడ్లు, శుభ్రమైన వాతావరణం ఇచ్చేందుకు తన బతుకును అర్పిస్తాడు. కానీ మనం అతని బతుకులో ఆనందం ఇవ్వడం మరిచిపోతున్నాం. కనీసం ఇకనైనా మనం వారిని మనిషిగా చూడాలి. పుట్టినరోజులకు పిలవకపోయినా, ఒక చిన్న శుభాకాంక్ష చెప్పాలి. పెళ్లి వేడుకకు పిలవకపోయినా, ఒక కప్పు టీ ఇచ్చి గౌరవించాలి. సమాజం వారిని గుర్తిస్తేనే వారి శ్రమకు విలువ ఉంటుంది.మునిసిపల్ కార్మికుడి చెమట చుక్కలు మన ఊరికి జీవం. అతని శ్రమ వల్లే మనకు పరిశుభ్రత లభిస్తుంది. అతనికి గౌరవం ఇవ్వడం అంటే మన సమాజానికి, మన పిల్లల భవిష్యత్తుకి గౌరవం ఇచ్చినట్టే. మనం మాటలతో కాక, పనులతో ఆ గౌరవం చూపించాలి. అదే నిజమైన మానవత్వం, అదే సమాజపు బాధ్యత.

## తెలంగాణ సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ

**బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు**

**హైదరాబాద్,సెప్టెంబర్20( వెలుతురు):**
తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలిపారు. ఆదివారం నుండి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ, ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటు-తున్నదనీ అన్నారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాల్లో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటు-ందని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో, నాటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు




బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని, తెలంగాణ మహిళల ప్రత్యేక పండుగగా గుర్తించి కానుకగా బతుకమ్మ చీరలు అందజేసామని అన్నారు. కష్టాల నుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతి మాత బతుకమ్మను కెసిఆర్ ప్రార్థించారు.

## నేడు సూర్యగ్రహణం

### భారత్‌లో కనిపించని ప్రభావం

**హైదరాబాద్,సెప్టెంబర్20( వెలుతురు):**
సూర్యగ్రహణాలు ఎల్లప్పుడూ అమావాస్య రోజులలోనే సంభవిస్తాయి, కానీ ఈసారి అది సర్వ పిత్రు అమావాస్య నాడు సంభవిస్తుంది. జ్యోతిషశాస్త్రం ప్రకారం, సూర్యగ్రహణానికి 12 గంటల ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. ఈ సంవత్సరం రెండవ మరియు చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం నాడు సంభవిస్తుంది. ఇది పాక్షిక సూర్యగ్రహణం, గ్రహణానికి కొద్దిసేపటి ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. సూతక కాలంలో ఎటువంటి శుభ కార్యాలు చేయకూడదు. సూతక కాలంలో గర్భిణీ స్త్రీలు, పిల్లలు,వృద్ధులు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి. సూర్యగ్రహణాలు గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తాయి, ఇది వారి పిల్లలపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. ఆదివారం సర్వ పిత్రు అమావాస్య రోజున సూర్యగ్రహణం రాత్రి 10:59 గంటలకు ప్రారంభ మవుతుంది. సూర్యగ్రహణం శిఖరం ఉదయం 01:11 గంటలకు సంభవిస్తుంది. సెప్టెంబర్ 22న ఉదయం 03:23 గంటలకు గ్రహణం ముగుస్తుంది. ఆ రోజు నుండి శరత్ నవరాత్రి కూడా ప్రారంభ మవుతుంది. సూర్యగ్రహణం సూతక కాలం అది ప్రారంభమయ్యే 12 గంటల ముందు ప్రారంభమవుతుంది. దీని ఆధారంగా ఈ సూర్యగ్రహణం సూతక కాలం భారత ప్రామాణిక



సమయం ప్రకారం సెప్టెంబర్ 21న ఉదయం 10:59 గంటలకు ప్రారంభం కావాలి. సూర్యగ్రహణం పూర్తి కావడంతో సూతక కాలం ముగుస్తుంది. ఈ సంవత్సరంలో ఇదే చివరి సూర్యగ్రహణం. కానీ, ఇది భారతదేశంలో కనిపించదు. ఫలితంగా దీని సూతక సమయం మన దేశంలో చెల్లదు. కాబట్టి, ఈ సూర్యగ్రహణం ప్రభావం ఇక్కడ ఉండదని అంటున్నారు. అయితే, హిందూ శాస్త్రాల ప్రకారం ఈ గ్రహణాలను అశుభకరంగా భావిస్తారు. ఈ క్రమంలో, ఈ ఏడాదిలో రెండో పాక్షిక సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 రాబోతుంది. కాగా, ఈ గ్రహణం ఎఫెక్ట్ భారత్‌లో ఉండదని సమాచారం. అందువల్ల మన దేశంలో సూతక కాలం వర్తించదు. చంద్రుడు సూర్యుడిని పాక్షికంగా కప్పేయడంతో సూర్యకాంతి కొంతమేర తగ్గుతుంది. 2027 ఆగస్టు 2వ తేదీన సంభవించే సూర్యగ్రహణం ఈ దశాబ్దంలోనే అతి పెద్దది అని చెప్పాలి. ఆ తర్వాత 2114వ ఏడాదిలో ఇలాంటి గ్రహణం సంభవించే ఛాన్స్ ఉంది. కాగా, రేపు ఏర్పడే ఈ పాక్షిక సూర్యగ్రహణం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అట్లాంటిక్ మహాసముద్రం, అంటార్కిటికా, పసిఫిక్ మహాసముద్రం వంటి ప్రాంతాల్లోనే కనిపిస్తుంది. సూర్యుడి నుంచి వెలువడే యూవీ కిరణాలు కళ్లకు హానికరం.. కాబట్టి ఈ గ్రహణాన్ని నేరుగా చూడొద్దని నిపుణులు సూచిస్తున్నారు. గ్రహణ సమయంలో గర్భిణీ స్త్రీలు ఇంట్లోనే ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.. ఈ సమయంలో ఆధ్యాత్మిక చింతన చేయడం మంచిదని జ్యోతిష్య పండితులు తెలియజేస్తున్నారు.

## ప్రజల కోసమే శ్రీ గణేష్ ప్రజల కోసమే పదవి



**హైదరాబాద్ వెలుతురు 20 సెప్టెంబర్:**
కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం రోజున వార్డు 5 ఇషాక్ కాలనీ,కృష్ణా నగర్ కాలనీలలో పర్యటించి వర్షాల కారణంగా వస్తున్న వర్షపు నీటిని కాలనీ వాసులకు ఇబ్బందులు కలగకుండా సక్రమంగా బయటకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు అధికారులకు చెప్పారు.కాలనీల పరిశీలన లో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు తెలుకుంట సతీష్ గుప్త ఉన్నారు.

## ఇందిరమ్మ "మహిళా యోజన పథకం" కింద అనాధలకు, ఒంటరి మహిళలందరికీ రూ.50 వేల ఆర్థిక సహాయం అందించాలి

**- కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ బ్యాంకు రాజకీయాలు చేయడం సరికాదు.**

**- బీసీనేత లింగంగౌడ్**




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనాధలకు,ఒంటరి మైనార్టీ మహిళలకు "మైనార్టీ మహిళా యోజన పథకం" కింద రూ.50 వేల ఆర్థిక సాయం అందించడాన్ని స్వాగతిస్తు న్నామని మిగతా మహిళలందరికీ కూడా ఈ పథకం వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మైనారిటీల కోసం పేద కుటుంబాలకు చెందిన వారికి ఆర్థిక భరోసా కల్పించడానికి మరియు వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఇలాంటి పథకాలు పెట్టడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఓట్ బ్యాంక్ రాజకీయాల కోసమే మైనార్టీ వర్గాలకు ఇవ్వడం సరికాదన్నారు. మిగతా వర్గాలు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి పన్నులు కట్టడం లేదా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయలేదా అని ఈ సందర్భంగా జాజుల ప్రశ్నించారు.

## కుల,మత బేధాల నిర్మూలన కోసం శ్రీ నారాయణ గురు చేసిన కృషి గొప్పది

**- అణగారిన వర్గాలను చైతన్య పరచడంలో ఆయన పాత్ర వెలగట్టలేనిది**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:**
శ్రీ నారాయణ గురు కేరళకు చెందిన సంఘసంస్కర్త అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ రోజు ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన సమాజానికి చేసిన సేవల గురించి స్మరించుకున్నారు సమాజంలోని మూఢ విశ్వాసాలను,కుల తత్వాన్ని నిరసిస్తూ కుల మత భేదాల నిర్మూలన కోసం కృషి చేశాడు. కులం కారణంగా కొన్ని వర్గాలకు చెందిన ప్రజలు అన్యాయానికి గురవుతున్నారనీ, వారికి ఆధ్యాత్మిక స్వేచ్ఛ, సామాజిక స్వాతంత్ర్యం ఉండాలని అతను భావించాడు.అణగారిన వర్గాలకు చెందిన వారిని ఉద్ధరించడానికి ఆలయాలు,పాఠశాలలు మొదలైన సంస్థలు నెలకొల్పడానికి పాటు పడ్డాడు.



## దుర్గామాత మండపాల వద్ద ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఇన్స్పెక్టర్ నరసింహ



**బషీర్ బాగ్ వెలుతురు 20 సెప్టెంబర్:**
సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో దుర్గామాత విగ్రహాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసారు మండపాల నిర్వాహకులకు నవరాత్రుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురసుల్తాన్ బజార్ ఇన్స్పెక్టర్ నరసింహ తెలియజేయడం జరిగింది . పండగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నిర్వాహకులని కోరడం జరిగింది నిర్వాహకులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అక్కడ మండపాల వద్ద ఉన్న నిర్వాహకులు జాగ్రత్తలు వహించాలని ఆయన అన్నారు

## ట్రంప్‌తో దోస్తీ చేసి సాధించిందేమిటి

**వీసా రుసుములు పిడుగుపై ఓవైసీ విమర్శలు**

**హైదరాబాద్,సెప్టెంబర్20( వెలుతురు):**
హెచ్-1బి వీసాలకు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడం హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ శనివారంనాడు స్పందించారు. ట్రంప్ ప్రభుత్వ హెచ్-1బి వీసా సిస్టమ్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోందని, ముఖ్యంగా లబ్ధిదారులు గణనీయంగా ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రభావం ఉంటుందని సామాజిక మాధ్యమం ట్రంప్‌కు వ్యతిరేకంగా నేను ఫిర్యాదు చేయడం లేదు. ఆయన ఏం చేయాలనుకున్నారో అది చేశారు. నేను ప్రభుత్వాన్నే ప్రశ్నించదలచుకున్నాను. హౌడీ మోడీ, నమస్తే ట్రంప్‌తో మీరు సాధించినదేమిటి? మాడిసన్ స్క్వేర్ గార్డెన్ వద్ద ఎన్ఐఆర్‌లందరినీ రప్పించి మీరు సాధించినదేమిటని ప్రశ్నించారు.

# కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేటిఆర్ కు లేదు...

### పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ 39 మంది ఎమ్మెల్యేలను చేర్చుకుంది

### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి సెప్టెంబర్ 20 వెలుతురు:**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై శనివారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాజీనామాలు చేయమని చెబుతున్నారని, మీ హయాంలో నీతులు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని, ఉద్యమం పేరుతో రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేటిఆర్ కు ఉందా ? ప్రజాస్వామ్యం ఖుని చేసి భ్రష్టు పట్టించిన దుర్మార్గులు కేటిఆర్ అని అన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను చోరీ చేశారని కేటిఆర్ అనడం పై కాంగ్రెస్ పార్టీలో చేరలేదు, బిఆర్ఎస్ ఉన్నామని ఎమ్మెల్యేలే చెప్తున్నారని అలా అనడానికి కేటిఆర్ కు సిగ్గు ఉండాలనీ మీ హయాంలో కోట్ల రూపాయలతో సంతలో పశువులగా 36మందిని మీరే కొన్నారు. అందుకే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించలేదా..? పార్టీ ఫిరాయింపు లపైన ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేసినా జనం కన్నెత్తి కూడా చూడరు అన్నారు. ఆ రోజు మీరెందుకు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించలేదు..? ముగ్గురు ఎంపీలు, 16 మంది ఎమ్మెల్సీలను మీ పార్టీలో చేర్చుకున్నప్పుడు ఈ సంగతులు తెలియవా..? పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ 39 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకుంది. ప్రజాస్వామ్యం ఖుని చేసి భ్రష్టు పట్టించిన దుర్మార్గులు కేటీఆర్, కేసీఆర్ అన్నారు. కొడుకు కూతురు ని డిబార్ చేసారని ప్రజలు అనుకుంటున్నారు. రాష్ట్ర పరువు తీసింది నీ చెల్లె, నీ చెల్లెని డిబార్ ఎందుకు చేసావో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. కేటీఆర్ గ్రూప్1 పోస్ట్ కు 3 కోట్లు తీసుకున్నారని వాళ్ళ తల్లిదండ్రుల ఉసురు పోసుకుండు అని ఆయన పేర్కొన్నారు. యూరియా కోరత దేశ వ్యాప్తంగా ఉన్నదని తెలిసి కూడా బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వం పై అబద్ద ప్రచారం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ తో గెలుస్తుందన్నారు. మొదటి ఐదు సంవత్సరాలు మీ హయాంలో మంత్రి వర్గంలో మహిళా మంత్రి లేదు అని, మీరు ఒక్క సంవత్సరంలోనే బాండ్ల రూపంలో 500 కోట్లు దోచుకున్నారు కేటిఆర్! తల, తోక లేకుండా కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, ప్రాజెక్టు కమిషన్ల కోసమే కట్టారు. హరీష్ రావు కాళేశ్వరం పై విచారణ అపమని పిరికొడి లాగా కోర్టు చుట్టూ తిరుగుతుండని పేర్కొన్నారు. ఆడ పిల్ల మీద దాడి చేయకుండా ముందు మీ కుటుంబ పంచాయితీని పరిష్కరించుకోవాలని సూచించారు. అవినీతి చేసిన మిమ్ముల్ని ఫామ్ హౌస్ లో దాక్కున్నా, ఎలుక బొక్కలో దాక్కున్నా గుంజుకొచ్చి బొక్కల వేస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు అన్నారు. కేటీఆర్ ఇంకా పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మేమే గెలుస్తాము అని, ఓట్ల చోరీ కన్నా ఎమ్మెల్యే చోరీ చాలా దుర్మార్గం చాలా దారుణం అని అంటున్నారు. బీజేపీ - ఎన్నికల సంఘం చేపడుతున్న ఓట్ చోరీ పై "ఓటర్ అధికార్ యాత్ర" తో క్షేత్రస్థాయి పోరాటానికి దిగారు. ఓట్ చోరీ జరిగిందని రాహుల్ గాంధీ యువతను మేల్కొల్పుతూ, ప్రజల్లో చైతన్యం తీసుకువస్తుందని, ఇటు ఎన్నికల కమిషన్, అటు బిజెపి చేస్తున్న మోసాలకు అడ్డుకట్ట పడేవరకు ఉద్యమం ఆగదు అని అన్నారు. మీరు రాష్ట్రాన్ని దోచుకుని, భ్రష్టు పట్టించినా సీఎం రేవంత్ రెడ్డి పాలనను గాడిలో నడిపిస్తుండు అని, 2047 వరకు తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుండు అన్నారు.

## బతుకమ్మ సంబరాల వాల్ పోస్టర్ విడుదల చేసిన సగరులు

**- 24 న ట్యాంక్ బండి పై బతుకమ్మ సంబరాలు**

**బషీర్ బాగ్ వెలుతురు 20 సెప్టెంబర్ :**
తెలంగాణ సంస్కృతిలో భాగమైన ప్రపంచం వ్యాప్తంగా గుర్తింపు పొందిన బతుకమ్మ పండగను జాతీయ పండుగ గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సగర ఉప్పరి సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 24న ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ వద్ద నిర్వహించ తలపెట్టిన బతుకమ్మ వేడుకలను కులమతాలకు పార్టీలకతీతంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బతుకమ్మ సంబరాల వాల్ పోస్టర్ ను సంఘం రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గనుల స్రవంతి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లవి సగర తో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించి మాట్లాడారు. మానవ సంబంధాలు, నైతిక విలువలకు ప్రతీక బతుకమ్మ పండగ అన్నారు. మైనార్టీ మహిళకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాన్ని బీసీ మహిళలకు కూడా వర్తింపజేసి రూ.1 లక్ష అందజేయాలని డిమాండ్ చేశారు. మహిళా అధ్యక్షురాలు స్రవంతి సగర మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో గత



2015 నుంచి ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి కూడా సుమారు 2500 నుంచి 3000 మందితో భారీ ఎత్తున బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండ సురేఖ, సంస్కృతిక సారధి చైర్పర్సన్ వెన్నెల గద్దర్, బిసి కమిషన్ సభ్యురాలు బాల బిసి కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి తదితరులు హాజరవుతారని తెలిపారు.



భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ యంజాల్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు ప్రైమర్ స్కూల్లో భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి, తూళ్ళ నర్సింహా గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ చేయబడినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మున్సిపల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

**తుర్కయంజాల్ వెలుతురు సెప్టెంబర్ 20:**

## అడిషనల్ సోలిసిటర్ జనరల్ సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా ద్వారకానాథ్, జ్యూడిషియల్ మెంబర్ ఆఫ్ జీఎస్టీ ట్రిబ్యునల్ తెలంగాణ వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి గార్లని ఘనంగా సన్మానించిన తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్ అసోసియేషన్

**బషీర్ బాగ్ సెప్టెంబర్ 20 ( వెలుతురు ):**
జీఎస్టీ - ట్రిబ్యునల్ జ్యూడిషియల్ మెంబర్ గా నియమాకమైన వేమిరెడ్డి భాస్కర్ రెడ్డిని, అడిషనల్ సోలిసిటీ జనరల్ సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా ద్వారకానాథ్ లను తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు టీటీపీఏ ఆధ్వర్యంలో నిజాం క్లబ్ లొ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హైకోర్టు జడ్జ్ వాకిటి రామకృష్ణారెడ్డి, జీఎస్టీ అడిషనల్ కమిషనర్ సంయుక్తారాణి, నల్సార్ యూనివర్సిటీ పూర్వ రిజిస్టర్ డాక్టర్ కె. విద్యుల్లతా రెడ్డి పాల్గొని... "జీఎస్టీ ట్రిబ్యునల్ రోల్ ఆఫ్ టాక్స్ ప్రొఫెషనల్" అనే అంశంపై ప్రసంగించారు. న్యాయవాది అంజలి కన్వీనర్ గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె. నర్సింగ్ రావు, కార్యదర్శి పి. గోపాల్,



ట్రెజరర్ కె. హుస్సేన్ వల్లి, కె.వి.రమణమూర్తి, బి దుర్గాప్రసాద్ రావు, ఎస్.రామ రావు, సిహెచ్ శ్రీనివాస్, పీవీ సుబ్బారావు, సిహెచ్ నర్సిరెడ్డి, వి నాగేంద్రప్రసాద్, ఎం అమరేందర్, ఎం దయాకర్ రెడ్డి,నాగేష్ రంగి, డాక్టర్. టి రమేష్ బాబు, టీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రీమ్స్ స్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు..





**వెలుతురు, హైదరాబాద్ సెప్టెంబర్ 19 :**
అంబర్ పేటలోని డ్రీమ్స్ కిడ్స్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మ ను పేర్చారు. అనంతరం గౌరమ్మను బతుకమ్మ వద్ద పెట్టి పూజలు చేశా రు. ఆ తర్వాత బతుకమ్మ.. బతు కమ్మ.. ఉయ్యాలో.. అంటూ పాఠ శాల ఉపాధ్యాయునీలు, విద్యార్థు లు, తల్లిదండ్రులు బతుకమ్మ వేడు కల్లో సందడి చేశారు. ఈ సందర్భం గా వివిధ చిన్నారుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సంతోషి లక్ష్మీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిలు, సి బ్బంది పాల్గొన్నారు.

## అంబర్పేట కె ఆర్ కె స్కూల్లో బతుకమ్మ సంబరాలు



**బషీర్ బాగ్ వెలుతురు 20 సెప్టెంబర్ :**
అంబర్ పేటలో బతుకమ్మ పండుగను కె ఆర్ కె మరియు దయానంద్ స్కూళ్లలో చిన్న పిల్లలతో కలిసి ఆ స్కూల్ మహిళా టీచర్లు విద్యార్థులతో కలిసి స్కూల్ ఆవరణలో ఆటలాడుతూ పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు ప్రతి సంవత్సరం ఇదేవిధంగా మా స్కూళ్లలో అందరం కలిసి బతుకమ్మ ఆడుకుంటాం తెలంగాణ వచ్చాక మహిళలకు ఎంతో ముఖ్యమైన బతుకమ్మ పండుగ ని వారన్నారు ఆడపిల్లలకు ముఖ్యమైన పండుగని అందరం బతుకమ్మ సంబరాలు చేసుకోవాలని అందరము సంతోషంగా ఉండాలని ఆమె తెలిపారు మనము పువ్వు పువ్వు పేర్చి బతుకమ్మను తయారు చేసి బతుకమ్మ ఆడుకుంటాం ఇలాంటి బతుకమ్మ మనకు ముఖ్యమైన పండుగని మనం ప్రతి ముంగిళ్లలో పెట్టుకొని బతుకమ్మ ఆటలు ఆడి బతుకమ్మని సంగణంపుతాం

## పూలను పూజించే సాంప్రదాయం బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకం

### - కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 20:**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటి కేంద్రంలో బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో భాగంగా ట్రినిటీ పాఠశాల యాజమాన్యం నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో చిన్నారులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి బతుకమ్మ పండుగ తెలంగాణ పండుగలలో చాలా ప్రత్యేకమైన పండుగ.... దేశ విదేశాల్లో తెలంగాణ వారు బతుకమ్మ పండుగను



సాంప్రదాయపద్ధంగా నిర్వహిస్తారు.... ఈ కాలంలో పూచే ప్రకృతి సిద్ధమైన పూలతో చేసి పసుపుతో గౌరమ్మను చేసి ఎంగిలిపువ్వు బతుకమ్మతో మొదలెట్టి తొమ్మిది రోజుల్లో సద్దుల బతుకమ్మ వరకు ఊరూరా వాడవాడల చిన్న, పెద్దలు కలిసి బతుకమ్మ వేడుకలను చాలా ఘనంగా జరుపుకుంటారు చౌటుప్పల్ కేంద్రం లో ఇంతమంది చిన్నారులతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం



సంతోషంగా ఉందనీ తెలిపిన కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి

# కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

**- బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి.**





**మునుగోడు,సెప్టెంబర్ 20 (వెలుతురు):**
కార్యకర్తల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి అన్నారు.ఇటీవల మండల పరిధిలోని కొంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాసరి శ్రీశైలం అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పాల్వాయి స్రవంతి శనివారం శ్రీశైలం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు. అనంతరం చీకటి మామిడి గ్రామానికి చెందిన పగిళ్ల జానయ్య మాతృమూర్తి పగిళ్ల లక్ష్మమ్మ మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం మురళీధర్ రెడ్డి,మాజీ సర్పంచులు చల్ల అనంతరెడ్డి,మారగోని అంజయ్య గౌడ్,జిట్టగోని మల్లేష్,ఎడ్ల రామలింగం, నెల్లికంటి యాదయ్య, డోకూరి వేణుగోపాల్ రెడ్డి, దామ్ యాదయ్య,పగిళ్ల చంద్రయ్య,బోయపల్లి లింగయ్య,సింగం సైదులు, పగిళ్ల సత్తయ్య,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 20**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు జాతీయ సేవా పథకం యూనిట్ ఒకటి, రెండు మరియు మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగు శాఖ అధ్యక్షులు, ప్రముఖకవి డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగయని, ప్రపంచంలో ఎక్కడా కనీవిని ఎరుగని రీతిలో జరుపుకునేటువంటి గొప్ప వేడుకయని, పువ్వును పరమాత్మగా భావించి ఆరాధించే గొప్ప సంస్కృతి ఇక్కడే ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్ చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలో ప్రకృతి ఆరాధన ఉన్నదని, ప్రకృతికి ప్రతీకయైన స్త్రీని గౌరవించాల్సిన అవసరం ఉందని, అంతేకాకుండా ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ జి. సునీత, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారులు ఎం. అనిత, టి. శ్రీనివాస్ తో పాటు కళాశాల పాలనాధికారి జి. కరుణాకర్, అధ్యాపకులు ఆర్. రత్నమంజుల,డాక్టర్ లక్ష్మీ నీలిమ, డాక్టర్ జె.చిన్నబాబు, డాక్టర్ సి హెచ్. వెంకట్ గౌడ్, డాక్టర్ డి. కిషన్, డాక్టర్ పి. బ్రహ్మం, డాక్టర్ ఎం. రవీందర్ రావు, బాలరాజు, అమరేందర్, ఆంజనేయులు, నరేష్, రాధిక,రవి, శ్రీదేవి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

# గురుకుల పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు

**- హాజరైన లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్**



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 20**
మండల పరిధిలోని తెలంగాణ గురుకుల పాఠశాల నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం, పాఠశాల ప్రిన్సిపాల్ రాజా సమక్షంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసి, విద్యార్థులకి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు మౌలిక సదుపాయాలను పరిశీలించి, వారితో కలిసి మధ్యాహ్న భోజన సదుపాయం పరిశీలించి, విద్యార్థులు దసరా సెలవుల సందర్భంగా ఇంటికి వెళ్ళిన క్రమంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యమని, విద్యార్థులకి వివిధ చట్టాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

# సమస్యలతో ప్రభుత్వ హాస్పిటల్ వంద పడకల హాస్పిటల్ కలగానే ఉంటదా.

**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో హాస్పటల్ సందర్శన**

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 20**



మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ సమస్యలను తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ప్రతిరోజు వందల మంది వచ్చే హాస్పిటల్ సరిగా వసతులు లేక ఆరోగ్య సమస్యతో వచ్చిన పేషెంట్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇంతకుముందు 100 పడకల హాస్పిటల్ సాంక్షన్ చేసి మళ్లీ వెనుకకు తీసుకున్నారు. దయచేసి ఎమ్మెల్యే రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ మీద శ్రద్ధ చూపించి వంద పడకల హాస్పిటల్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అదేవిధంగా హాస్పిటల్లో డాక్టర్ల కొరత చాలా ఉంది. రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ కి చాలామంది చాలా సమస్యలతో అందుబాటులో ఉన్న ప్రభుత్వాసుపత్రి కాబట్టి దాదాపుగా రెండు మూడు మండలాల సంబంధించిన ప్రజలు ఈ హాస్పిటల్లో చూపించుకోవడానికి వస్తారు. మీరు ప్రత్యేక శ్రద్ధ చూపించి సామాన్య ప్రజలకు ఉపయోగపడే విధంగా హాస్పటల్ మంజూరు అయ్యేవిధంగా సహకరించి పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని ఉండేవిధంగా చూడగలరు. ప్రత్యేకంగా మేము ఈరోజు ప్రభుత్వ హాస్పిటల్ కి పోవడానికి గల కారణం కొంతమంది డయాలసిస్ పేషెంట్లు, మాకు డాక్టర్ అందుబాటులో లేక చాలా ఇబ్బంది పడుతున్నాము. అని మా దృష్టికి తీసుకురావడం జరిగింది. డయాలసిస్ పేషెంట్ల ఇంట్లో భర్త, తండ్రి, కొడుకుల కంటే వాళ్లను నిరంతరం పర్యవేక్షించే డాక్టర్ను దేవుడిగా భావిస్తారు. కాబట్టి రామన్నపేట డయాలసిస్ పేషెంట్లకు డాక్టర్లు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యనిర్వహణ మాజీ కార్యదర్శి నకిరేకంటి గణేష్ మరియు తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు ఫజల్ బేగ్, మండల నాయకులు పోచబోయిన మల్లేష్,మండల విద్యార్థి సంఘం నాయకులు కుర్మ మహేందర్ నకిరేకల్ నియోజవర్గం ఎమ్మెల్యే వేముల వీరేశం కి మా విన్నపం తెలియజేస్తున్నాం.

# రైలు ఢీకొని పట్టాలపై నడుస్తున్న ఇద్దరు మృతి

**హైదరాబాద్,సెప్టెంబర్20( వెలుతురు):**



పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు యువకులను రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాదకర సంఘటన హైదరాబాద్ సిటిలోని బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలో చోటు-చేసుకుంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని కార్థానా, మచ్చ బొల్లారం వాసులుగా గుర్తించారు. గాయపడిన మరో యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలుస్తోంది.

# కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుకై ఉద్యమిస్తాం

**కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ.**

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 20:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గీత కార్మికుల సంక్షేమానికి తన మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చిందని ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినా ఇప్పటివరకు ఏ ఒక్కటి అమలు చేయలేదని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ దుయ్యబట్టారు. ఈరోజు కల్లుగీత కార్మిక సంఘం చౌటుప్పల్ మండల మహాసభ మారగోని అశోక్ గౌడ్ అధ్యక్షతన %=వా=% ఫంక్షన్ హాల్ ఎల్లగిరి లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రమణ హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు వృత్తిలో ప్రమాదాలకు గురై గాయపడి, మరణించిన 710 మందికి ఎక్స్ గ్రేషియా 12 కోట్ల 60 లక్షల రూపాయలను అందించ లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఇప్పటికైనా ఎక్స్‌గ్రేషియా డబ్బులు విడుదల చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. భువనగిరి జిల్లాలోని నందనంలో గీత కార్మికుల ఉపాధి అవకాశాలు పెరగడానికి నిర్మించిన నీరా కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం అందించాలని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శి బొలగాని జయరాములు మాట్లాడుతూ గీత కార్మికులను ఎలక్షన్ల సందర్భంగా ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని వారి సంక్షేమానికి ఇప్పటికైనా ప్రభుత్వం 5000 కోట్లు నిధులు కేటాయించాలని. ప్రతి గీత కార్మికుడు కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ఇవ్వాలని, ఉపాధి అవకాశాలు పెంచాలని. ప్రతి గీత కార్మికుడికి మోటార్ సైకిల్ ఇవ్వాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం వృత్తిలో గాయపడిన మరణించిన గీత కార్మిక కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా పెంచాలని. ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించి తాటి ఈత చెట్ల పెంపకానికి నీటి వసతి కల్పించి ఇవ్వాలని. గీత కార్మికులకు పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య గౌడ్ మండల అధ్యక్షులు మారగోని అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతటి అశోక్,



కడారి కల్పన యాదవ్ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 20 వెలుతురు:**
నారాయణఖేడ్ పట్టణంలోని సాహితీ జూనియర్ కళాశాల మరియు శ్రీ యువ చైతన్య డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని పల్లెలో జరిగే సంప్రదాయ వాతావరణాన్ని కళాశాల ప్రాంగణంలో అలరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి.కిషన్ మాట్లాడుతూ "పువ్వులు పూజించే సంప్రదాయం మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక. కుల మత భేదం లేకుండా అందరం కలిసికట్టుగా బతుకమ్మ ఆడటం విశేషం" అని అన్నారు. రానున్న దసరా సెలవుల్లో విద్యార్థులు చెరువులు, కుంటలు వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నరేష్ కుమార్ చారి, అనిల్ కుమార్, నాగరాజు, ప్రతాప్, బాల్రాజ్, నాందేవ్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై వేడుకను సందడిగా మార్చారు.

## ప్రారంభానికి సిద్ధమైన నారాయణి మెగా షాపింగ్ మాల్




**నారాయణఖేడ్ సెప్టెంబర్ 20 వెలుతురు:**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణ ప్రముఖ వస్త్ర వ్యాపార దిగ్గజం నారాయణి మెగా షాపింగ్ మాల్ మూడవ బ్రాంచ్ ఈనెల 22న సోమవారం రోజున జోగిపేటలో ప్రారంభించడానికి తెలుగు సినిమా నటి నాగదుర్గ పట్టణానికి విచ్చేస్తున్నట్లు షాపింగ్ మాల్ నిర్వాహకులు అనంతం అండ్ బ్రదర్స్ తెలిపారు. నియోజకవర్గ ప్రజల పెళ్లిళ్లకు వివిధ ఫంక్షన్లకు పండగలకు అన్ని రకాల వస్త్రాలను సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హెల్త్ మినిస్టర్ దామోదర్ నరసింహ,జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిలు పాల్గొంటారని, ఓపెనింగ్ సందర్భంగా ప్రజలకు మంచి ఆఫర్లు అందుబాటులో ఉంటాయని కస్టమర్లు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

## విజ్ఞాన్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 20 వెలుతురు:**
నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గైనికాడి సురేష్ గౌడ్ ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ప్రిన్సిపల్ విశ్వనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బతుకమ్మలను అలంకరించి పాటలతో, నృత్యాలతో ఆనందంగా జరుపుకున్నారు. సంప్రదాయ పూల పండుగను చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో కళకళలాడించారు.

## గవర్నమెంట్ బాలికల హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు


**మెదక్ టౌన్ వెలుతురు సెప్టెంబర్ 20:**



మెదక్ పట్టణంలోని గవర్నమెంట్ బాలికల హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్ల్స్ బాలికల హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు రేఖ మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలు మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రతీకాని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆసియా,రజిని, సుజాత,జాస్మిన్, లావణ్య, శ్రీ వాణి ,ప్రశాంత, కమల, సంతోషిని,సరళ, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా నవరాత్రి ఉత్సవాలు





**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 20 :**
నారాయణఖేడ్ పట్టణంలో శరన్నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీ చక్ర సహిత లలిత అంబిక ఆలయ ప్రాంగణంలో అత్యంత వైభవోపేతంగా అమ్మవారి ఉత్సవ క్రతువు సోమవారం నుండి ప్రారంభమవుతుందని ఆలయ వ్యవస్థాపకులు శ్రీ పంతులు, పురోహితులు మలమంచి గురురాజ్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష పుష్పార్చన, ఉదయం 6 గంటల నుండి అభిషేకము,10 గంటల వరకు చండీ పారాయణం హెూమము,10 గంటల 30 నిమిషాలకు మహా హారతి అన్న ప్రసాద వితరణ సాయంకాలం ఏడు గంటలకి మహిళలచే కుంకుమార్చనలు, సహస్రనామావళి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు కావున భగవత్ బంధువులు పై కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు పొందాలని శ్రీ చక్ర సహిత లలిత అంబిక ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు.

# నవరాత్రి ఉత్సవాలలో భక్తులు పాల్గొనండి





**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 20 :**
శరన్నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా దుర్గాభవాని ఆలయ ప్రాంగణంలో అత్యంత వైభవోపేతంగా అమ్మవారి ఉత్సవ క్రతువు సోమవారం నుండి ప్రారంభమవుతుందని పురోహితులు మలమంచి మోహన్ జోషి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతినిత్యం ఉదయం 6 గంటల నుండి అభిషేకము,10 గంటల వరకు చండీ పారాయణం హెూమము,10 గంటల 30 నిమిషాలకు మహా హారతి అన్న ప్రసాద వితరణ సాయంకాలం ఏడు గంటలకి మహిళలచే కుంకుమార్చనలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు కావున భగవత్ బంధువులు పై కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు పొందాలని దుర్గాభవాని ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు.

# ఘనంగా మాణిక్ ప్రభు విద్యార్థుల బతుకమ్మ సంబరాలు

**- ముఖ్య అతిధిగా హాజరైన పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్ధన్**





**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మాణిక్ ప్రభు స్కూల్లో శనివారం నాడు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తంగేడు పూలతో బతుకమ్మలను చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమనికి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, జహీరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు జి జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారికి విద్యార్థులు పులుచల్లి స్వాగతం పలికారు. రంగురంగుల పువ్వులను పేర్చి బతుకమ్మను సుందరంగా అలంకరించారు. ఆట పాటలతో విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్ధన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు భారతదేశంలోనే ప్రత్యేకమని, తెలంగాణ అంటేనే బతుకమ్మ అని విద్యార్థులను అభినందించారు. బతుకమ్మ సంబరాలతోనే తెలంగాణ రాష్ట్రనికి ప్రపంచంలో పేరొచ్చిందని, విజయదశమి పర్వదిన వేడుకల్లో భాగంగా ఆడపడుచులు, అమ్మాయిలు బతుకమ్మ సంబరాలు జరుపుకుంటరని అన్నారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులచేత బతుకమ్మలను రంగురంగుల పువ్వులతో చేయించి భావితరాలకు అవగాహన కల్పించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి జ్యోతి పండల్, మొటివేషనల్ స్పీకర్ సంగీత, అరుణ, స్వరూప, నాగలక్ష్మి, సువర్ణ, యమునా, మందకిని, ప్రవీణ, శివశంకర్, మధు, కర్దాస్ మనోహర్, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ అభివృద్ధి పనులపై మంత్రి దామోదర్ రాజనర్సింహతో చర్చించిన కాట శ్రీనివాస్ గౌడ్



**గుమ్మడిదల వెలుతురు సెప్టెంబర్ 20:**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులపై పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, మంత్రి దామోదర్ రాజనర్సింహా ని కలిశారు. దేవాలయ అభివృద్ధి పనులకు కావలసిన సదుపాయాలపై చర్చించి, తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గుమ్మడిదల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ్ రావు, జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డె కృష్ణ, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 8 మంది పేకాటరాయళ్ళ అరెస్ట్...నగదు, ఫోన్లు సీజ్

### వివరాలు వెల్లడించిన రూరల్ ఎస్ఐ కాశీ నాథ్....



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం అర్జున్ నాయక్ తాండలో జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ఎం. కాశీనాథ్ ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి, పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. ఈ దాడిలో పోలీసులకు పట్టుబడిన వారి వద్ద నుంచి రూ.8,100 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు వెంటనే స్పందించి, ఈ చర్యలు చేపట్టినట్టు ఎస్ఐ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేకాట, బెట్టింగ్‌లపై ప్రత్యేక నిఘా పెట్టామని, ఎవరైనా ఈ అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కాశీనాథ్ హెచ్చరించారు. పేకాటలో పాల్గొన్న వారిపై కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నట్టు తెలుస్తోంది.

## పుల్లెల పవన్ కుమార్ సొల్లు అజయ్ వర్మలకు సన్మానం



**కరీంనగర్ జిల్లా వెలుతురు సెప్టెంబర్ 20:**
గన్నేరువరం మండల కేంద్రంలో శనివారం మున్నూరు కాపు సంఘము అధ్యక్షుడు బొడ్డు బాలయ్య ఆధ్వర్యంలో మానేరు వాగు పై వంతెన కోసం 77 కోట్ల నిధులు మంజూరు చేయడానికి కరీంనగర్ ఎంపీ, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు పలుమార్లు విజ్ఞప్తి చేసి చర్చలు జరిపిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పుల్లెల పవన్ కుమార్ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మలకు శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిట్కూరి అనంతరెడ్డి బ్రిడ్జి కొరకు కృషి చేసిన బండి సంజయ్ మరియు కవ్వంపల్లి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పుల్లెల నందయ్య గొల్లపల్లి రవి పుల్లెల మల్లయ్య కొట్టే భూమయ్య పుల్లెల మీనయ్య బోడ మాధవ రెడ్డి పుల్లెల తిరుపతి తోట శ్రీధర్ పుల్లెల రాము పుల్లెల జగన్ మోహన్ శంకర్ గ్రామ ప్రజలు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బోర్ వేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్...



**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 20:**
కరీంనగర్ నగరపాలక సంస్థ రేకుర్తి 20 వ డివిజన్ లోని గల శ్రీ అపర్ణ అమృతేశ్వర మహా శివాలయంలో శనివారం రోజున కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ బోర్ వేయించారు . ఇటీవల దేవాలయ అవసరాల కోసం బోరు వేయించాలని ఆలయ కమిటీ బాధ్యులు బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆలయ అవసరాల కోసం, భక్తుల సౌకర్యార్థం బండి సంజయ్ బోర్ వేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, గౌరవ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, స్థానిక బిజెపి నేతలు తదితరులు పాల్గొన్నారు.ం

## వేములవాడ నంది కమాన్ వద్ద రియాల్టర్ దారుణ హత్య

**సిరిసిల్ల వెలుతురు సెప్టెంబర్ 20:**



సిరిసిల్ల కు చెందిన సిరిగిరి రమేష్ ను నాంపల్లి శివారు నంది కమాన్ వద్ద శనివారం కొందరు దుండగులు హత్య చేశారు. రియల్ ఎస్టేట్ వివాదాల కారణంగానే హత్య జరిగినట్లు అనుమానిస్తున్నారు. హత్య చేసిన నిందితుల్లో ఒకరైన వెంకటేష్ అనే వ్యక్తి పోలీసు స్టేషన్ లో లొంగిపోయినట్లు తెలిసింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ

**- తీరొక్క పూలతో ప్రకృతిని దైవంగా పూజించే గొప్ప పండుగ**

**- తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు**



**- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:** తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ మంత్రి "ఎంగిలిపూల" బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. "ఎంగిలి పూల"బతుకమ్మ తో మొదలై "సద్దుల బతుకమ్మ" వరకు తీరొక్క పూలతో ప్రకృతినే దైవంగా పూజించే గొప్ప పండుగ అని తెలిపారు. తరతరాలుగా మహిళా సామూహిక శక్తికి, ఐక్యతకు దర్పణం బతుకమ్మ పండుగనీ, సాయుధ రైతాంగ పోరాటంలో రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజల అస్తిత్వ ఆకాంక్షలకు వేదికగా నిలిచిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. బతుకమ్మ పండుగ వచ్చిందంటే పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఆడబిడ్డలు, పిల్లాపాపలతో ప్రత్యేక సందడి నెలకొంటుందన్నారు. ఈ తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటపాటలతో, ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, ప్రజల జీవితాల్లో బతుకమ్మ వెలుగులు నింపాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

# బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:**
టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు తెలంగాణ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల ఆరాధన పండుగగా, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ ప్రత్యేకతను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడబిడ్డలంతా ఒకచోట చేరి ఆటపాటలతో ఆనందంగా జరుపుకొనే ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆచార...వ్యవహారాలకు ప్రతిబింబమని, తెలంగాణ మహిళల ఆరాధన, ఆనందానికి ఇది ఒక చిహ్నామని ఆయన పేర్కొన్నారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ పండుగను గ్రామీణ...పట్టణ భేదం లేకుండా అన్ని చోట్లా ఘనంగా జరుపుకోవడం మన సాంప్రదాయం బలాన్ని చాటుతోందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా తెలంగాణ సాంప్రదాయం, సాంస్కృతిక వారసత్వాన్ని తరతరాలకు అందిస్తున్నామని, ఈ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ఒక బ్రాండ్‌గా నిలిచిందని తెలిపారు. ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఇంట సంతోషం, ఐక్యత, ఆనందం నింపాలని... కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

# విద్యార్థులకు శుభాకాంక్షలు

**- సమాజంలో ఈ దశ కీలకమైంది..**

**- మీ ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు మా విద్యార్థి దశ గుర్తు చేశాయి**

**- మంత్రి పొన్నం ప్రభాకర్**




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20:**
లంగర్ హౌజ్ లో శ్రీ విజ్ఞాన్ జూనియర్ & డిగ్రీ కాలేజీ లో రైసింగ్ స్టార్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు సమాజంలో ఈ దశ కీలకమైంది.. మీ ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు మా విద్యార్థి దశ గుర్తు చేశాయి నేను కూడా డిగ్రీ చదువుకున్నప్పుడు ఎన్నికల్లో గెలిచి రాజకీయాల్లో మొదటి అడుగు పడింది.. ఇప్పుడు డిగ్రీ లో ఎన్నికలు లేవు.. అప్పుడు అలా ఉంటే నేను వ్యవసాయం చేసుకునేది. రాజకీయాల్లోకి వచ్చేది కాదు ఈ దశలో సరైన మార్గాన్ని ఎన్నుకొని సరైన విధంగా వ్యవహరిస్తే మీ జీవిత నౌక ను విజయవంతంగా సాగుతారు రైసింగ్ స్టార్స్ కార్యక్రమం మీకు అవగాహన కల్పించుకోవడానికి భవిషత్ లక్ష్యాన్ని సాధించుకోవాలి.. మీ ఉజ్వల భవిష్యత్తు కి మార్గం అన్వేషణ సాధించుకోవాలి మీకు మూడు అంశాల్లో నైపుణ్యం ఉండాలి.. స్పష్టంగా మాట్లాడే స్కిల్స్ ఉండాలి.. మంచి డ్రాఫ్టింగ్ స్కిల్స్ ఉండాలి.. సమస్యను అధిగమించడానికి సమయస్పూర్తి ఉన్నప్పుడు జీవితంలో ఓటమి ఉండదు..గెలుపు మాత్రమే ఉంటది. ఎడ్యుకేషన్ తో పాటు ఫిజికల్ ఎంటర్టైన్మెంట్ ఉండాలి.. మీరు మీ తెలివిని నైపుణ్యాన్ని ఉపయోగించుకొని జీవితాన్ని సార్థకం చేసుకోవాలి నేను 35 సంవత్సరాల తరువాత ఈ దశకి వచ్చా.. పార్లమెంట్ సభ్యుడిగా తెలంగాణ కోసం కొట్లాడిన.. ఇప్పుడు శాసన సభ్యుడిగా మంత్రిగా కొనసాగుతున్న.. బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి శాసన సభ లో బిల్లు పెట్టుకున్నాం మీ అందరికీ శుభాకాంక్షలు జీవితంలో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలి..

# గిరిజన తండాలో వెలసిన విద్యా కుసుమాలు

## ఒకే తండ నుంచి ముగ్గురు ఎంబిబిఎస్ విద్యార్థులు

## ముగ్గురు గురుకుల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి వచ్చిన వారే.

**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 20:**
నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండలంలోని ఎర్ర చెరువు తండా గ్రామం నుండి ముగ్గురు విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు సాధించారు. ఎక్కడో మారుమూల గ్రామంలోని విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు సాధించడంతో ఆ గ్రామస్తులు వారి పట్ల తీవ్ర సంతృప్తి వ్యక్త పరుస్తున్నారు. 1.రమావత్ నందు తండ్రి కృష్ణంరాజు , సిఎంఆర్ మెడికల్ కాలేజ్ మేడ్చల్ లో 2.రమావత్ సాయి తండ్రి సర్దార్, గౌట్ మెడికల్ కాలేజ్ మహబూబ్నగర్. 3. రమావతు లచ్చిరాం తండ్రి జయరాం, గౌట్ మెడికల్ సైన్స్ కాలేజ్ రామగుండం లో సీట్లు సాధించారు దైవ సమానంగా భావించే వైద్య వృత్తిని మా గ్రామ విద్యార్థులు నిరుపేద కుటుంబం నుండి సాధించినందుకు గ్రామ ప్రజలు విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు గ్రామ ప్రజల హర్షధ్వానాలతో అక్కడ పండగ వాతావరణం ఏర్పడింది.



నా పేరు రమావత్ నందు నేను ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు గురుకుల పాఠశాల దేవరకొండ లో చదివాను. అపోలో కోచింగ్ సెంటర్ దిల్సుఖ్నగర్ హైదరాబాద్ నందు కోచింగ్ తీసుకొని రెండోసారి సీటు సాధించాను



నా పేరు రమావత్ లచ్చిరాం, నేను ఆరు నుంచి పది వరకు పెద్దవూర ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లో చదివాను.ఇంటర్ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ఖమ్మంలో చదివాను దక్షిణ వ్యాలీ మహారాష్ట్ర పూణే నందు కోచింగ్ తీసుకున్నా,భూమి లేని నిరుపేద కుటుంబం మాది మా నాన్నగారు మరణించారు.



నా పేరు రమావత్ సాయి తిరుమలగిరిమండలం ఎర్ర చెరువు తండా గ్రామం పెద్దవూర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోఎస్-ఎస్సి పూర్తి చేశాను ఇంటర్ ఐఐటీ స్టడీ సెంటర్ రాజేంద్రనగర్ లో చదివాను ఏ కోచింగ్ లేకుండానే మొదటి ప్రయత్నంలోనే సీట్లు సాధించడం జరిగింది మాది చాలా పేద కుటుంబం మా నాన్నగారు మరణించినారు అమ్మ గారు శారదా కూలి పని చేస్తూ నన్ను చదివించింది

# దక్షిణ కొరియాలో జరిగే బుసాన్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

## బీఐఎఫ్ఎఫ్ 2025 లో సృజనాత్మక ప్రతిభను ప్రదర్శించనున్న భారత్

BIFF
30th BUSAN
International Film Festival
17–26 September 2025

**వెలుతురు 20సెప్టెంబర్ 2025 పిఐబీ హైదరాబాద్:**
దక్షిణ కొరియాలో జరిగే బుసాన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (బీఐఎఫ్ఎఫ్) 2025, ఆసియా కంటెంట్స్, ఫిల్మ్ మార్కెట్ (ఎసిఎఫ్ఎం) లలో సమాచార, ప్రసారశాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో సత్తా చాటేందుకు భారత్ సిద్ధంగా ఉంది. బుసాన్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ లో భారత్ నుంచి మంత్రుల స్థాయి ప్రతినిధి బృందం పాల్గొనడం ఇదే మొదటిసారి. ఇది సాంస్కృతిక దౌత్యాన్ని బలోపేతం చేయాలన్న భారత్ కట్టుబాటుకు నిదర్శనం. ఈ సందర్భంగా భారత్ అంతర్జాతీయ స్థాయిలో సృజనాత్మక భాగస్వామ్యాలను విస్తరించడమే కాకుండా, సృజనాత్మక ఆధారిత ఆర్థిక రంగంలో గ్లోబల్ హబ్‌గా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతినిధి బృందంలో సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సీనియర్ అధికారులు, ఎన్ఎఫ్డీసీ, ఫిక్కీ, ఎఫ్టీఐఐ, ఎస్ఆర్ఎఫ్టీఐఐ, ఐఐఎంసి ప్రతినిధులతో పాటు వేవ్స్ బజార్ ద్వారా ఎంపికయిన ఆవిష్కర్తలు ఉంటారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఆసియా, ప్రపంచ సినిమాలోని ఉత్తమమైన వాటిని ఒకచోట చేర్చే బీఐఎఫ్ఎఫ్ 2025లో పాల్గొనడం భారత్ గర్వంగా భావిస్తోంది. ఉమ్మడిగా చిత్ర నిర్మాణాల విస్తరణ, ఏవీజీసీ రంగంలో కొత్త అవకాశాల కల్పన, దక్షిణ కొరియాతో సాంస్కృతిక సంబంధాల బలోపేతం లక్ష్యంతో భారత్ ఈ ఉత్సవాలకు హాజరవుతోంది. వేవ్స్ బజార్, భారత్ పర్వ్ ద్వారా మన సృజనాత్మక ఆర్థిక వ్యవస్థనే కాకుండా, శాశ్వతమైన వారసత్వాన్ని, భారత ప్రతిభను కూడా ప్రపంచానికి పరిచయం చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

బీఐఎఫ్ఎఫ్ లో భారత్ భాగస్వామ్యం ముఖ్యాంశాలు
బీఐఎఫ్ఎఫ్, ఏసీఎఫ్ఎం వద్ద భారత్ పెవిలియన్ – 'వేవ్స్ బజార్' పై ప్రత్యేక దృష్టి
"ఇండియా – క్రియేటివ్ ఎకానమీ ఫర్ ది వరల్డ్" అనే ఇతివృత్తంతో బీఐఎఫ్ఎఫ్, ఏసీఎఫ్ఎం రెండింటిలోనూ భారత్ పెవిలియన్ ఉంటుంది. భారతీయ కంటెంట్ సృష్టికర్తలు, నిర్మాతలు, పంపిణీదారులను ముఖాముఖి సమావేశాల ద్వారా ప్రపంచ మార్కెట్లతో అనుసంధానించడానికి రూపొందించిన వేవ్స్ బజార్ ప్రత్యేకతను ఈ పెవిలియన్ వివరిస్తుంది. ఏసీఎఫ్ఎం అధికారిక కార్యక్రమంలో భాగంగా, రెండు దేశాలకు చెందిన ప్రముఖ పరిశ్రమ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో "భారత్%–%కొరియా సహకారాలు: కో–ప్రొడక్షన్‌లలో కొత్త దిశలు" అనే అంశంపై ప్యానెల్ చర్చను నిర్వహిస్తారు.

### బుసాన్ లో భారతీయ సినిమా ప్రదర్శన

ఈ సంవత్సరం ఉత్సవంలో భారత్ ఉనికి బలంగా ఉంటుంది. పదికి పైగా చిత్రాలు భారతీయ కథా కథనాల వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తాయి.
స్ప్రైయింగ్ స్టార్స్ (పద్మశ్రీ నీలా మాధబ్ పాండా) ప్రారంభ పోటీ విభాగంలో పోటీ పడుతున్నారు.
విజన్ ఆసియా విభాగం: ఇఫ్ ఆన్ ఎ వింటర్స్ నైట్ (సంజు సురేంద్రన్)బీ కోక్ కోక్ కోకూక్ (మహర్షి తుహిన్ కశ్యప్)బీ లి షేప్ ఆఫ్ మోమో (త్రిబెని రాయ్)
ఇతర ప్రాజెక్ట్‌లు: బయాన్ (బికాస్ రంజన్ మిశ్రా)బీ డోంట్ టెల్ మదర్ (అనూప్ లొక్కుర్)బీ ఫుల్ ప్లేట్ (తన్నిష్ఠ చటర్జీ), కరింజి (శీతల్ ఎస్.ఎస్.), ఐ, పాపీ (వివేక్ చౌదరి)
ఏషియన్ ప్రాజెక్ట్ మార్కెట్ (ఏసీఎఫ్ఎం) లో కో ప్రొడక్షన్ మార్కెట్ కోసం అయిదు భారతీయ ప్రాజెక్టుల ఎంపిక
డిఫికల్ట్ డాటర్స్ – దర్శకత్వం: సోనీ రజ్దాన్‌బీ నిర్మాతలు: అలియా భట్, షాహీన్ భట్, అలన్ మెక్అలెక్స్, గ్రిష్మా షా.
ది లాస్ట్ ఆఫ్ దెమ్ ప్లేగ్స్ – దర్శకత్వం: కుంజిల మస్కిల్లమణిబీ నిర్మాతలు: పాయల్ కపాడియా, జియో బేబీ, కని కుశ్రుతి.
లంక (ది ఫైర్) – దర్శకత్వం: సౌరవ్ రాయ్‌బీ నిర్మాతలు: సుదీప్త సాధుఖాన్, విరాజ్ సెలోట్, అంకిత పుర్కాయస్థ.
మూన్ – దర్శకత్వం, నిర్మాత ప్రదీప్ కుర్బా.
ది మ్యాజికల్ మెన్ – దర్శకత్వం: బిప్లోబ్ సర్కార్‌బీ భారత్, బంగ్లా సహ నిర్మాణం భారత్, అంతర్జాతీయ భాగస్వాములు.

### భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే భారత్ పర్వ్

సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ "భారత్ పర్వ్" అనే సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది, ఇందులో భాగంగా సాయంత్రం వేళలో భారతీయ కళలు, సంగీతం, వంటకాలను ప్రదర్శిస్తారు. భారత్, కొరియా దేశాల మీడియా, వినోద పరిశ్రమల ప్రతినిధుల భాగస్వామ్యంతో, రెండు దేశాల మధ్య ప్రజల సంబంధాలను, సాంస్కృతిక సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి ఈ కార్యక్రమం ఒక వేదికగా ఉపయోగపడుతుంది.


# ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ



అత్యాధునిక టెక్నాలజీ తో ఫ్యాక్టరీ నిర్మాణం చేసినట్లు తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు తో దీర్ఘకాలిక లాభాలు ఉంటాయని,అంతర పంటల సాగుతో అదనపు లాభాలు రైతులకు లభిస్తాయని తెలిపారు.దేశంలోనే ఆయిల్ ఫామ్ సాగులో తెలంగాణ మొదటి స్థానంలో నిలవనుందనీ మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రం ఆర్థిక భారం పడిన సరే రైతులకు లాభం జరగాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష కి అనుగుణంగా నిర్మాణం పూరయ్యిందన్నారు. ఇక్కడ కాయ నుంచే కాకుండా, విత్తనాల నుంచి కూడా ఆయిల్ తీసే విధానం కూడా ఉందన్నారు. ఫ్యాక్టరీ కి కావలసిన విద్యుత్తుని, ఆయిల్ ఉత్పత్తిలో వెలువడే వ్యర్థాలతో ఇక్కడే తయారు చేయడం జరుగుతుందనీ తెలిపారు. స్థానిక రైతులతో మాట్లాడిన మంత్రి వారి సమస్యలు, సాగు చేసే విధానం అడిగి తెలుసుకున్నారు. రైతులకు ట్రాన్స్ పోర్టు చార్జీలు చెల్లింపు లో జాప్యం జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేయగా స్పందించిన మంత్రి ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయిల్ ఫామ్ పంట సాగు ఇంకా ఎక్కువ పెరిగేలా శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు సరైన సమయంలో సరైన ఎరువులు వాడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పంట దిగుబడికి వచ్చేలోపు అంతర పంటగా కోకో,జాజి,మెకడామియం, మునగ లాంటి పంటలు వేసుకోవడం వల్ల రైతులకు అదనంగా లాభం చేకూరుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. పాత రకం పంటలైన వరి, మొక్కజొన్న, ప్రత్తి , మిరప లాంటి పంటలకి ప్రకృతి విపత్తులు వల్ల పంట నష్టం,మరియు పంటని అమ్ముకోవడంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ ఆయిల్ ఫామ్ పంట రైతు ఇంటి వద్ద నుంచే నిర్ణీత ధరతో నేరుగా అమ్ముకోవచ్చని, దానికి సంబంధించిన డబ్బులు కూడా 3 రోజుల్లోనే రైతు ఖాతాల్లో జమ అవుతాయని అన్నారు. ప్రస్తుతం 19107 రూపాయలు ఉన్న ఉన్న ధర, త్వరలో 20000 గా అవ్వాలని, రైతులు అభివృద్ధి చెందాలని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు గెల సైజు పెద్దగా, ఆకు సైజు చిన్నగా ఉండేలా మేలురకం మొక్కలని ఎంత ఖర్చు అయిన రైతులకి అందించి పంట సాగు,మరియు దిగుబడి పెంచేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఫ్యాక్టరీలో మిగిలి ఉన్న చిన్న చిన్న పనుల్ని త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.

# చెంచు రైతులకు పట్టాలు మంజూరు చేయండి: సీతక్క

**హైదరాబాద్,సెప్టెంబర్20( వెలుతురు):**
భూ పంపిణీలో భాగంగా గత ప్రభుత్వాలు పేద చెంచు రైతులకు పంచిన భూములపై పట్టాలు మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ కు చెందిన చెంచు రైతులు శనివారం ప్రజా భవన్ భవన్‌లో మంత్రి సీతక్కను కలిసి తమ ఆవేదన తెలియజేశారు. 27 మంది రైతులకు 1988లో కడ్తాల్ మండలంలోని అనుమాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో 54 ఎకరాలను అప్పటి ప్రభుత్వం కేటాయించిందని మంత్రి దృష్టికి తెచ్చారు.



అయితే ధరణి వల్ల ఆ భూములపై తాము పట్టాలు కోల్పోయామని ఆవేదన వెలిబుచ్చిన చెంచు రైతులు 30 ఏళ్లుగా సేద్యం చేసుకుంటు–న్న భూములపై తమకు పట్టాలు ఇప్పించాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన మంత్రి వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫోన్ చేసి వీరందరికి న్యాయం చేయాలని ఆదేశించారు.

## మాజీ సొసైటీ డైరెక్టర్ ఇంద్రోజ్ ఆంజనేయులు మృతి

**- ఆర్థిక సహాయం చేసిన బండలేమూర్ గ్రామ మాజీ సర్పంచ్ పాతులోత్ మంగ శ్రీనివాస్ నాయక్**



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 20:**
మంచాల మండలం బండలేమూర్ గ్రామానికి చెందిన మాజీ సొసైటీ డై రెక్టర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇంద్రోజ్ ఆంజనేయులు చారి అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆంజనేయులు చారి కుటుంబసభ్యులను ఓదార్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు కుటుంబానికి 5000రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బండలేమూర్ మాజీ సర్పంచ్ పాతులోత్ మంగ శ్రీనివాస్ నాయక్ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆంజనేయులుచారి కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేసి గ్రామపంచాయతీ కారో బార్ గా సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ గా రైతులకు అండగా ఉండి ఎన్నో సేవలుచేసిన గొప్ప నాయకుడు అంజనే యులుచారి అని అన్నారు ఆంజనేయులు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని అన్నారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల ఐలయ్య మాజీ డైరెక్టర్ ఎల్ మల్లేష్ కాంగ్రెస్ సీనియర్ నా యకులు నాతి చంద్రయ్య మాజీ ఉప సర్పంచ్ కిషన్ నాయక్ మాజీ ఎంపిటిసి మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు వట్టి పెద్దులు కాంగ్రెస్ నాయకులు ఉప్పరి కృష్ణ మాజీ వార్డు నెంబర్ శంకరయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు డబ్బికర్ కిషన్ జి ఎస్సీసెల్ కాంగ్రెస్ నాయకులు జోగు బాలయ్య పార్వతి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన పాఠశాలలే లక్ష్యం

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**కంటోన్మెంట్ వెలుతురు 20 సెప్టెంబర్:**
కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఇటీవలవార్డు 7 లాల్ బజార్ ప్రభుత్వ బాలికల ప్రాథమిక,ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే అతి త్వరలోనే పాఠశాలలలో కావలసిన మౌలిక వసతులను ఏర్పాటు చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం మొదటి విడతగా 20 లక్షల రూపాయలను మంజూరు చేపించి శనివారం ఎమ్మెల్యే శ్రీగణేష్ పాఠశాలకు వెళ్లి విద్యార్థినులకు స్పోర్ట్స్ కోర్ట్, మధ్యాహ్న భోజనం చేయడానికి షెడ్డు ( మిడ్ డే మీల్స్ షెడ్), మినరల్ వాటర్ ప్లాంట్, డిజిటల్ క్లాస్ ల కోసం టి. వి,సాంస్కృతిక కార్యక్రమాల కోసం స్టేజ్, సోలార్ సిస్టమ్, ప్రహరీ గోడ నిర్మాణం తదితర మౌలిక వసతుల ఏర్పాటుకు ఉపాధ్యాయులు, విద్యార్థినులతో కలిసి భూమి పూజ చేశారు. భూమి పూజ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శవంతంగా నిలవడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తమ విద్యను అభ్యసించడానికి ఎన్ని నిధులైనా తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తానని చెప్పారు విద్యార్థినీ విద్యార్థులు కూడా ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య పై ఉన్న మక్కువతో విద్యాశాఖను తన వద్ద ఉంచుకున్నారని విద్య కోసం ఎన్ని నిధులైనా ఇవ్వడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.ఈ భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగినేని సరిత, మురళీ ముదిరాజ్, భవాని తదితరులు పాల్గొన్నారు.

## దాడుల్లో అక్రమ మద్యం పట్టివేత

**- దాదాపు 22లక్షల విలువైన 449 మద్యం బాటిళ్ల స్వాధీనం**

**హైదరాబాద్,సెప్టెంబర్20( వెలుతురు):**
దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా మద్యం అక్రమ రవాణాపై ఎక్సైజ్ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. దాడుల్లో దాదాపు 22లక్షల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేక తనిఖీల్లో రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో పెద్దఎత్తున నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 585 బాటిళ్లు స్వాధీనం చేసుకోగా, వాటి విలువ సుమారు రూ.21.80 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆధ్వర్యంలో పహాడీషరీఫ్ వద్ద వాహనాల తనిఖీల్లో గోవా, ఢిల్లీ, హరియాణా నుంచి మద్యం తీసుకువస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక్కొక్కరు 10 నుంచి 15 బాటిళ్లను అక్రమంగా రవాణా



చేస్తున్నట్లు- గుర్తించారు. ఈ తనిఖీలో 449 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ డీటీఎఫ్ అధికారులు ధూల్‌పేట్‌లోని ఓ ఇంటిపై దాడి చేసి 72 సీసాలు పట్టు-కున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు జరిపి 47 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి పిస్తా హౌజ్ ప్రాంతంలో దాడి చేసి 136 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.6.80 లక్షలు ఉన్నట్లు- అధికారులు తెలిపారు. అక్రమ రవాణా వల్ల తెలంగాణ ఎక్సైజ్ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని, దసరా వరకు ప్రత్యేక దాడులు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

## శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా

# ముస్తాబవుతున్న శ్రీ మహాశక్తి దివ్య క్షేత్రం....

- సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరగనున్న నవరాత్రోత్సవాలు
- భవాని దీక్ష స్వీకరణ కోసం వేలాదిగా తరలివస్తున్న భక్తుల తో కళ కళ లాడుదుతున్న శ్రీ మహాశక్తి దేవాలయం..
- ఈ నెల 29న సద్దుల బతుకమ్మ, 30న పల్లకి సేవ మరియు దుర్గాష్టమి, అక్టోబర్ 1న మహార్నవమి, 2న విజయదశమి
- ప్రతిరోజు రాత్రి 7 గంటలకు అమ్మవారి అవతార వైభవం పై ప్రవచనం, 9 గంటలకు దాండియా
- ప్రతి రోజు రాత్రి 10 గంటల నుండి అమ్మవార్ల మహాభిషేకం, అలంకరణ, ఉదయం 8 గంటలకు మహాహారతి
- ఉత్సవాలలో పాల్గొననున్న బండి సంజయ్ కుమార్, కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రివర్యులు

### శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల కోసం శరవేగంగా ముస్తాబవుతున్న మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంపై ప్రత్యేక కథనం.

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 20:**
*దసరా నవరాత్రి ఉత్సవాలకు సమయం ఆసన్నమైంది. కరీంనగర్ లో కొలువుదీరిన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల వేడుకలకోసం ఏర్పాట్లుశరవేగంగాజరుగుతున్నాయి. ఆలయంతో పాటు దేవాలయ పరిసరాల వీధులన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి.*

శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారి ఆశీస్సులతో ఈనెల 22 నుండి ప్రారంభమవుతున్న శ్రీ దేవీ నవరాత్రోత్సవాలు అక్టోబర్ 2వతేదీ వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రతతో, అంగరంగవైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్త భక్తులకు శ్రీ మహాశక్తి దేవాలయం కనువిందు చేసేలా దేవాలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయిస్తున్నారు. అలాగే ఆలయానికి వచ్చే రహదారులను ఆకట్టుకునే విద్యుద్దీపాల అలంకరణల వెలుగులతో విరజిమ్మేళ ఏర్పాట్లు చేస్తున్నారు.

#### భక్తులకు కొంగుబంగారం... కోరిన కోరికలు తీర్చే శ్రీ మహాశక్తి అమ్మవార్లు

శ్రీ మహాశక్తి అమ్మవార్లు నిజంగా చల్లని తల్లులు. ముల్లోకాలకు మూలమైన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం. ఆ తల్లులను ప్రార్థిస్తే జ్ఞానం, ఐశ్వర్యం, సంతానం, కీర్తి ప్రతిష్టలు, ఇలా ఒకటేమిటి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లులు. నవరాత్రి సమయంలో అమ్మవారిని దర్శిస్తే సర్వ శుభాలను, ఐహిక సుఖాలతో పాటు మోక్షాన్ని పొందవచ్చని శాస్త్ర వచనం. ఈ నవరాత్రి రోజులలో శ్రీ మహాశక్తి దేవాలయం ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగుతుంది. ముఖ్యంగా ప్రతి ఏటా దేవాలయంలో అమ్మవారి భక్తులు స్వీకరించే “భవాని దీక్ష” లు ఇప్పటికే మొదలయ్యాయి. వేలాది మంది భక్తులు తమ శక్తి కొలది 108 రోజులు, 41 రోజులు, 21 రోజులు, 11 రోజుల కోసం నవరాత్రి దీక్షను ప్రతి ఏటా స్వీకరిస్తు నియమనిష్ఠలతో అమ్మవారిని సేవిస్తూ, తరిస్తున్నారు. నవరాత్రోత్సవాలలో భవాని దీక్ష చేపట్టి అమ్మవారిని భక్తితో కొలిస్తే ఎలాంటి బాధనుంచైనా ఉపశమనం లభిస్తుందని సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం ఇక్కడికి వచ్చే భక్తులలో ఉంది. అందుకే దేవాలయ ప్రారంభం నుండి మొదలుకొని నేటి వరకు ఇక్కడ భవాని దీక్ష చేపట్టే భక్తులు గణనీయంగా పెరిగిపోయారు. స్త్రీ, పురుష బేధములు లేకుండా అందరూ ఆచరించే విశిష్ట భవానీ దీక్ష కోసం కరీంనగర్ జిల్లాతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా, ఇతర రాష్ట్రాల నుండి శ్రీ మహాశక్తి దేవాలయానికి ప్రతి ఏటా పెద్ద




సంఖ్యలో తరలివస్తున్నారు. అమ్మవారి మాలాధారణ కోసం, ఉత్సవాల కోసం తరలివచ్చె అశేష భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

#### శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు ఏ రోజు ఏ అవతారంలో, ఏ అలంకరణలో దర్శనమివ్వనున్నారంటే ....

**22వ తేదీ, సోమవారంశ్రీ బాలాత్రిపుర సుందరి దేవి (శైలపుత్రి) అవతారం**

ఉదయం 8 గం.లకు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి పూజ, స్వస్తి పుణ్యహవాచనం, గణపతి పూజ, మాతృకపూజ, నాంది, ఆంకురారోపణము, అఖండ దీపారాధనము, సర్వతోబద్రమండలం, అమ్మవారికి ప్రతిరోజు చతుష్షష్టి ఉపచారపూజ, మంత్రపుష్పము, తీర్థప్రసాద వినియోగం.సాయంత్రం 6 గం.లకు శ్రీ మహాదుర్గా అమ్మవారికి ఫలపంచామృత అభిషేకం

**23తేదీ, మంగళవారం శ్రీ గాయత్రీ దేవి (బ్రహ్మచారిని) అవతారం**

ఉదయం 8 గం.లకు శ్రీ గాయత్రీ దేవి పూజ - అమ్మవారికి పసుపు కొమ్ములతో అలంకరణ. ఉదయం 9 గంటలకు సౌందర్యలహరి, కనకధారా స్తోత్ర పారాయణం...
సాయంత్రం 6 గం.లకు లింగార్చన...

**24 తేదీ, బుధవారం,శ్రీ అన్నపూర్ణ దేవి (చంద్ర ఘంట) అవతారం**

ఉదయం 8 గం.లకు శ్రీ అన్నపూర్ణాదేవి పూజ , అమ్మవారికి శాకాంబరీ అలంకరణ.



సాయంత్రం 6 గం.లకు 108 రకాల నైవేద్యాల సమర్పణ

**25తేదీ, గురువారం ఉదయం 8 గంటలకు శ్రీ కాత్యాయని దేవి (కూష్మాండ ) పూజ, అమ్మవారికి పండ్లతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు శ్రీ మహా దుర్గా అమ్మవారికి పుష్పాభిషేకము....**

**26తేదీ, శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ మహాలక్ష్మి దేవి (స్కంద మాత) పూజ, రూపాయల(కరెన్సీ) తోఅలంకరణ.**

సాయంత్రం 6 గం.లకు సామూహిక కుంకుమ పూజలు , తామర పువ్వులతో లక్ష్మి సహస్ర నామార్చన.

**27తేదీ శనివారం ఉదయం 8 గంటలకు శ్రీ లలితాదేవి (కాత్యాయని) పూజ, అమ్మవారికి గాజులతో అలంకరణ.**

సాయంత్రం 6 గం.లకు లలితాసహస్రనామ పారాయణం.
28తేదీ ఆదివారం శ్రీ మహా చండీ దేవి - (కాళరాత్రి) పూజ, అమ్మవారికి సూర్య ప్రభ అలంకరణ..సాయంత్రం 6 గం.లకు విష్ణు సహస్ర నామ పారాయణం.

**28వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు మూలా నక్షత్రం. శ్రీ సరస్వతి దేవి (మహాగౌరీ) పూజ, అమ్మవారికి పూలతో అలంకరణ, విద్యార్థులచే సరస్వతి పూజ మరియు పుస్తక పూజ**

సాయంత్రం 6 గం.ల నుండి అమ్మవారి సన్నిధిలో బతుకమ్మ పూజలు.

**30 వతేదీ మంగళ వారం ఉదయం 8 గంటలకు శ్రీ దుర్గా దేవి (సిద్ధి రాత్రి) పూజ, (దుర్గాష్టమి) అమ్మ వారికి రత్నాలు, దీపాలతో అలంకరణ,**

సాయంత్రం 6 గంటలకు అమ్మవారి పల్లకి సేవ, శ్రీ రతన్ కుమార్ శిష్య బృందం చే శాస్త్రీయ ఆలయ నృత్యాలు..

**అక్టోబర్ 1వ తేదీ బుధవారం ఉదయం 8 గంటలకు శ్రీ మహిషాసుర మర్ధిని దేవీపూజ, (మహార్నవమి), రుద్ర సహిత చండీ హెూమము.**

సాయంత్రం 7 గంటలకు మహిషాసుర సంహారం

**2వ తేదీ ఉదయం 8 శ్రీ రాజరాజేశ్వరి దేవి పూజ,(విజయదశమి), శమీ పూజ.**

ఉదయం 9 గంటల నుండి వాహన పూజలు ప్రారంభం..
అలాగే నవరాత్రి రోజులలో ప్రతిరోజు రాత్రి 7 గం.ల నుండి అమ్మవారి సన్నిధిలో బ్ర.శ్రీ. డా. గర్రెపల్లి మహేశ్వర శర్మ చే “ అమ్మవారి అవతార వైభవం”ప్రవచనం , రాత్రి 9 గంటలకు అమ్మవారి సన్నిధానంలో దాండియా కార్యక్రమం నిర్వహించనున్నారు.

**నవరాత్రుల్లో ప్రతిరోజు అమ్మవారి దర్శనం సర్వ కష్ట నివారణం, మహాపుణ్యదాయకం అయినందున సమస్త హిందూ బంధువులందరూ నవరాత్రి ఉత్సవాల్లో, పూజా కార్యక్రమాల్లో పాల్గొని జగదాంబ మూర్తుల కరుణాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.**

## మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

**- ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర సమాచార శాఖ**

**- బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు**

**- 23నజరిగే కార్యక్రమంలో అవార్డు బహుకరణ**

**- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20( వెలుతురు):**
మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 2023 సంవత్సరానికి గానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారని పేర్కొంది. మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనిడియాడింది. ఈనెల 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు. సినిమా నరంగంలో దాదాసాహెబ్ అవార్డు అత్యుత్తమైనదిగా గుర్తిస్తారు. మోహన్‌లాల్ ఇప్పటివరకూ మొత్తం 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఉత్తమ నటు-డిగా రెండు, స్పెషల్ జ్యూరీ అవార్డులు విభాగాల్లో నాలుగు విభాగాల్లో అవార్డు కైవసం కాగా, నిర్మాతగా 'వానప్రస్థానం' చిత్రానికి మరో అవార్డు వచ్చింది. కేరళ రాష్ట్ర అవార్డులు, ఫిలిం ఫేర్ అవార్డులు ఆయన కొత్తేమీ కాదు. సినిమాకు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులతో సత్కరించింది. ఇప్పుడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుతో ఆయన గౌరవాన్ని మరింత పెంచింది.మలయాళం సహా 5 భాషల సినిమాల్లో మోహన్‌లాల్ నటించి మెప్పించారు. భారతీయ సినీ పరిశ్రమకు మోహన్ లాల్ చేసిన సేవలు, ఆయన సినీ ప్రస్థానం ఆదర్శనీయం అని.. నటు-డిగా, దర్శకుడిగా, నిర్మాతగా భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు గానూ 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డు ప్రకటించినట్లు- భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. మోహన్ లాల్ ప్రస్తుతం హీరోగా నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'వృషభ'. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. నంద కిషోర్ దర్శకత్వంలో కనెక్ట్ మీడియా, బాలాజీ -టెలిఫిలిమ్స్‌తో కలిసి అభిషేక్ వ్యాస్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీ టీజర్ ఇప్పటికే విడుదలైంది. 'యుద్ధాలు, భావోద్వేగాలు, గర్జన'.. ఈ సినిమా కథ ఇదే. మైథాలజీతో పాటు- యాక్షన్, డ్రామా, సస్పెన్స్ ఇలా అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మోహన్ లాల్ నట విశ్వరూపాన్ని చూస్తారని మేకర్స్ చెప్పారు. తెలుగు, మలయాళం భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. హిందీ, కన్నడ భాషల్లోనూ సినిమా రిలీజ్ కానుంది. తెలుగులో ఆయన నటించిన జనతా గ్యారేజ్ మంచి పేరు సంపాదించింది. మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. ఆయనతో కలిసి దిగిన ఫొటోను పంచుకుంటూ మోహన్‌లాల్ నట వైవిధ్యాన్ని ప్రధాని ప్రశంసించారు. మలయాళ సినిమాకు దివిటీలా నిలిచారని కొనియాడారు. కేవలం మలయాళమే కాకుండా, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాల్లోనూ అద్భుతమైన పాత్రలు పోషించారని, ఎంతో స్ఫూర్తిని నింపారని అన్నారు. మరో మలయాళ స్టార్ మమ్ముటి కూడా మోహన్‌లాల్‌కు అభినందనలు తెలిపారు. తనకు మోహన్‌లాల్ సోదరుడివంటివారని, ఆయన అద్భుత సినీ ప్రయాణానికి ఈ అవార్డు తగిన గుర్తింపు అని అన్నారు.

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

**హైదరాబాద్,సెప్టెంబర్20( వెలుతురు):**
సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డీఎస్ తుమ్మిళ్ల, పాలమూరు- రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా - ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకందిని సంప్రదించారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎంరేవంత్ రెడ్డి ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నా రేమో? నని ఎద్దేవా చేశారు. నిజానికి వెళితేగిలితే రేవంత్ బయటకు వెళతారేమోనని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్ప మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు. కిందిస్థాయి కమిటి పరిశీలన, ఆమోదం లేకుండానే సిఎంకు ఫైళ్లు వెళ్లాయని, జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదిక చూస్తే అవన్నీ అర్థమవుతాయని అన్నారు. రాజకీయాల్లోఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందేనని కవిత హెచ్చరించారు.



# విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క, మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభా రాణి

*నాంపల్లి ఇంటర్ బోర్డు పక్కన ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినుల బతుకమ్మ వేడుకలు.. ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క*






హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 20: నాంపల్లి ఇంటర్ బోర్డు పక్కన ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినుల బతుకమ్మ వేడుకలు ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క పాల్గొన్నారు, మనందరికీ స్ఫూర్తి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆమె పేరుపై నెలకొల్పిన ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులంతా స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు ఎదగాలి ఈ సంవత్సరం మొదటి బతుకమ్మ ఇందిరా ప్రియదర్శిని కాలేజీలో జరుపుకోవడం సంతోషంగా ఉంది తెలంగాణకు పెద్ద పండుగ బతుకమ్మ రకరకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి ఆడబిడ్డలు బతుకమ్మ ఆడుతారు తెలంగాణ మహిళల సామూహిక జీవన విధానానికి ఈ పండగ నిదర్శనం మన పూర్వీకులు ఎన్నో చెరువులు తవ్వించారు రామప్ప లక్నవరం లాంటి పెద్ద పెద్ద చెరువులు ఎన్నో కట్టించారు బోర్లు కాలువలు లేని కాలంలో వ్యవసాయం మొత్తం చెరువుల కిందనే సాగేది రైతన్నలు పండించే నవధాన్యాలు ఈ సమయంలోనే కోతకు వస్తాయి చెరువులే తెలంగాణకు జీవనాధారం అందుకే అటువంటి చెరువుల్లో బతుకమ్మలను వదిలి ఆడబిడ్డలు తమ కృతజ్ఞతలు చాటుకుంటారు కట్లపువ్వు గుమ్మడపువ్వు, తంగేడు పువ్వుకు నీటిని శుద్ధి చేసే గుణం ఉంటుంది ఆడబిడ్డలంతా బతుకమ్మ దగ్గర కలుసుకొని తమ కష్టసుఖాలను పంచుకుంటారు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను చెరువుగట్ల వద్ద గుర్తు చేసుకుంటారు బతుకు నిచ్చిన చెరువులకు పూజలు చేసుకోవడమే బతుకమ్మ పండుగ మనం ఇప్పుడు గొంతెత్తి పాడుతూ, మనము చెప్పట్లు చరుస్తూ బతుకమ్మ ఆడితే మనం ఆరోగ్యవంతంగా ఉంటాం మనం ఎంత ఎత్తుకు ఎదిగినా బతుకమ్మ చరిత్రను మర్చిపోవద్దు తాత్కాలిక వైఫల్యాలతో విద్యార్థులు వెనకడుగు వేయవద్దు తర్వాత తాత్కాలిక ఎట్రాక్షన్ కోసం తప్పుడు మార్గాల్లో వెళ్లొద్దు త్వరలో 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అమ్మాయిల కోసం బాలికా సంఘాలను ఏర్పాటు చేస్తున్నాం అమ్మాయిలకు విద్య అనేది ఎంతో ముఖ్యం నక్సలైట్ ఉద్యమంలో పనిచేసి ఒక నిందితురాలుగా కోర్టులో జడ్జిల ముందు నిలబడే దాన్ని కానీ ఆ తర్వాత నేనే అడ్వకేట్ నై నా కేసును నేనే వాదించుకున్న ఆ తర్వాత రాజకీయాల్లో కి వచ్చి మంత్రిగా సేవ చేస్తున్న విద్యతోనే ఈరోజు నేను ఈ స్థాయిలో నిలబడ్డాను ఎన్ని కష్టాలు ఎదురైన మీరు కూడా మంచిగా చదువుకొని ఎదగాలి బతుకమ్మ స్ఫూర్తితో శుభాకాంక్షలు పదిమందికి ఆదర్శంగా అమ్మాయిలు విజయాలు అందుకోవాలి మీ కాలేజీ కి కావాల్సిన అదనపు తరగతి గదులను నిర్మించే అంశాన్ని పరిశీలిస్తాము సీఎం దృష్టికి తీసుకెళ్లి క్లాస్ రూములు కట్టించి ఏర్పాట్లు చేస్తాం బతుకమ్మలను మంచిగా పేర్చిన పలువురు విద్యార్థినులను అభినందించి బహుమతులు ప్రధానం చేసిన మంత్రి సీతక్క








# కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎం అన్నారు

**- అలా అన్నవారే విచారణ చేపట్టం లేదు**

**- సిబిఐకి అప్పగించినా పట్టింపు లేని కేంద్రం**

**- మరోమారు విమర్శలు గుప్పించిన మధుయాష్కీ**

**హైదరాబాద్,సెప్టెంబర్20( వెలుతురు):**




కాళేశ్వరంపై కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ మరోమారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబానికి 'ఏటీఎం'గా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభివర్ణించారని గుర్తుచేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా ఇప్పటికీ విచారణ ప్రారంభం కాలేదని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ఉన్న చోట సీబీఐ, ఈడీలు వచ్చేవి. కానీ ఇక్కడ కేసీఆర్‌పై అసెంబ్లీలో విచారణకు ఆదేశించినా కేంద్రం ఎందుకు ముందుకు రావడం లేదని మధు యాష్కీ ప్రశ్నించారు. దీంతో బీజేపీ–బీఆర్ఎస్ మైత్రి బయటపడిందని ఆయన వ్యాఖ్యానించారు. తొమ్మిదేళ్ల తర్వాత కవితకు కాళేశ్వరం గుర్తుకు వచ్చిందని, జైలుకు పోయి వచ్చిన ఆమె నీతులు చెప్పడం, అవినీతిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదేళ్లు బడుగులను దోచిన కవిత... ఇప్పుడు బీసీల గురించి మాట్లాడటం ఏంటి?' అని యాష్కీ ప్రశ్నించారు. కవిత వ్యవహారం చూస్తుంటే కేసీఆర్ రచించిన నాటకం నుండి బయటకు వస్తున్నట్టు– ఉందని, కేసీఆర్ రచించిన 'కవిత'లో కవిత ఓ భాగమని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓపెన్‌గానే ఉంటారని, తప్పితే వెనకాల ఉండి చేయడం ఆయనకు అలవాటు– లేదని చెప్పారు. కవిత వెనకాల సీఎం ఉన్నాడనేది చవకబారు ప్రచారమేనని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్‌కు అనుకూలంగానే ఉంటాయని యాష్కీ ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతే ఏం చెప్పాలి అనే దానికోసం కేసీఆర్ కుటుంబం డ్రామా చేస్తుందా అని ప్రశ్నించారు. కవితపై నేరుగా ఆరోపణలు చేస్తూ, హిమాయత్‌నగర్‌లో ఉన్న విమలక్క ఆఫీస్‌ను ఖాళీ చేయించిందని, ఎక్కడా రెంట్ ఇవ్వకుండా చేసిందని ఆరోపించారు. కవితకు పోటీ–గా బతుకమ్మ పెట్టిందని కక్ష సాధించిందని, అలాంటి కవిత ఇప్పుడు బలహీన వర్గాల గురించి మాట్లాడుతుందని విమర్శించారు. ఎంపీగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో డబ్బులు దండుకున్నదని, 10 మందికి శిక్షణ ఇచ్చి 100 మంది డబ్బులు దోచుకుందని యాష్కీ ఆరోపించారు. రైతుల కుటు–ంబాలను ఆదుకుంటాం అని డబ్బులు వసూలు చేసి వెనకేసుకుందని, హీరో నాగార్జున లాంటి వాళ్ల నుండి కూడా డబ్బులు వసూలు చేసి రైతులకు ఇస్తా అన్నదని చెప్పారు. భవిష్యత్ రాజకీయాలపై మాట్లాడుతూ... ఎన్డీఏ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాదని యాష్కీ అంచనా వేశారు. కాంగ్రెస్‌ను అడ్డుకోవడం కోసం కేసీఆర్‌ను రక్షించే కుట్రను బీజేపీ చేస్తుందని, అందుకే సీబీఐ విచారణను ఆలస్యం చేస్తుందని ఆరోపించారు. విచారణ చేసి కూడా కేసీఆర్ నిర్దోషి అని చెప్పే ప్రయత్నం కూడా జరగొచ్చని ఆయన హెచ్చరించారు. కేటీ–ఆర్‌పై కూడా విమర్శలు గుప్పించిన యాష్కీ.. కేటీఆర్... సీఎం రమేష్‌ను కలవలేదని చెప్పలేదు. చర్చ చేయలేదని కూడా చెప్పడం లేదని అన్నారు.

# నేడు పిత్ృ అమావాస్య

**శ్రాద్ధ కర్మలు చేయలేని వారు తర్పణం వదలాలి**

**తిరుమల,సెప్టెంబర్20( వెలుతురు):**

ప్రతి ఏడాది పిత్ృ పక్షాలు 15 రోజుల పాటు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. పూర్వీకులకు, పిత్ృ దేవతలను స్మరించుకునేందుకు, నివాళి అర్పించేందుకు, శ్రాద్ధకర్మలను నిర్వహించి తర్పణాలు విడిచేందుకు అనువైన సమయంగా భావిస్తారు. ఈ ఏడాది ఈ పిత్ృ పక్షాలు సెప్టెంబర్ 7న ప్రారంభమయ్యాయి. మహాలయ అమావాస్యతో ముగియనున్నాయి. ఆదివారం పిత్ృపక్షం ముగియనుంది. దీనిని మహాలయ అమావాస్యగా కూడా పిలుస్తారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. వెంటనే సెప్టెంబర్ 7వ తేదీ నుంచి పిత్ృపక్షాలు ప్రారంభమయ్యాయి. అంతే కాకుండా ఈ పిత్ృ పక్షాల సమయంలో ముఖ్యమైన 2 ఖగోళ ఘటనలు చోటు–చేసుకోబోతున్నాయి. సుమారు 100 ఏళ్ల తర్వాత ఈ ఘటన జరగనున్నట్లు– చెబుతున్నారు. అదేమిటంటే.. ఈ ఏడాది పిత్ృపక్షాలు గ్రహణంతో ప్రారంభమై.. గ్రహణంతోనే ముగియనున్నాయి. అంటే.. సెప్టెంబర్ 7వ తేదీ చంద్రగ్రహణం 2025తో ప్రారంభమై.. సెప్టెంబర్ 21వ తేదీన సంభవించబోయే సూర్యగ్రహణం 2025 రోజున ముగియనున్నాయి. ఈ పిత్ృ పక్షాల సమయంలో పూర్వీకుల ఆశీస్సుల కోసం అలాగే పిత్ృ దేవతలను సంతృప్తి పరిచేందుకు అనుకూలమైన సమయం. అలాగే.. మహాలయ పక్షంలో ఆచరించే శ్రాద్ధ కర్మలు, దానాలు, పుణ్య కార్యాల వల్ల సంతానం లేని వారికి



సంతానం కలిగి, వంశాభివృద్ధి అవుతుంది. పిత్ృ దోషాల వల్ల జీవితంలో ఎదురయ్యే సమస్యలు, అడ్డంకులు, ఆటంకాలు తొలగిపోతాయి. ఈ క్రమంలో పిత్ృ దేవతల ఆశీర్వచనం కోసం పరిహారాలు పాటించాలి.జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. ఈ పిత్ృ దోషాల వల్ల అనేక రకాల సమస్యలు కలిగే అవకాశం ఉంది. ముఖ్యంగా చేపట్టిన పనులలో పదే పదే ఆటంకాలు కలగడం, కీర్తి, గౌరవ ప్రతిష్టలకు భంగం వాటిల్లడం, కుటుంబంలో స్త్రీక్రి చిన్న వయసులోనే వైధవ్యం ప్రాప్తించడం, కుటు–ంబంలో ఎవరో ఒకరికి మానసిక స్థితి సరిగా లేకుండా ఉండటం, అన్నిటికంటే ముఖ్యంగా సంతాన భాగ్యం లేకపోవడం, ఒకవేళ సంతానం కలిగినా ఆ పుట్టిన సంతానం జీవించకపోవడం వంటి సమస్యలు సంభవించే అవకాశం ఉంది. ఈ పిత్ృ పక్షాలు ప్రారంభం సమయంలో ఇంటిని శుభ్రం చేసుకోవాలని శాస్త్రం చెబుతోంది. ఇల్లు పరిశు భ్రంగా ఉంటే ఆ ఇంట్లో పిత్ృదేవతల శక్తి ప్రసారానికి అనువైనదిగా పరిస్థితులు అనుకూలంగా ఉంటాయి. అలా కాకుండా ఇల్లు మురికిగా ఉంటే ప్రతికూల శక్తులు ఉంటాయి. ఎందుకంటే.. ఈ పిత్ృ పక్షాల సమయంలో పిత్ృ దేవతలు, పూర్వీకులు భూమిని సందర్శిస్తారని ప్రగాఢ నమ్మకం. కాబట్టి పిత్ృ దేవతలకు స్వాగతం పలికేందుకు అనుకూలంగా ఉండేలా ఇంట్లో వాతావరణం చేసుకోవాలి. ముఖ్యంగా ఇంట్లో నైరుతి మూలను పిత్ృ స్థానంగా పండితులు చెబుతారు. ఈ నైరుతి దిశలో పిత్ృ దేవతలు కొలువుంటారని విశ్వసిస్తారు. కాబట్టి ఈ నైరుతి మూలన పిత్ృ దేవతల ఆశీస్సుల కోసం, వారిని శాంతింప జేసేందుకు రోజూ సాయంత్రం దీపం వెలిగించడం ద్వారా శుభ ఫలితాలు ఉంటాయని చెబుతారు. అలాగే.. పిత్ృ దేవతలను స్మరించుకుంటూ వారి కోసం ధ్యానం చేస్తే ఆ ఇంట్లో సుఖశాంతులు కలుగుతాయని కూడా బలమైన నమ్మకం.ఒకవేళ జల తర్పణాలు 15 రోజులు వదలడం వీలు కాని వాళ్లు మహాలయ అమావాస్య రోజునైనా తర్పణం తర్పణం వదలాలి. కాకులకు, జంతువులకు ఆహారం పెట్టాలి. పేదవారికి అన్నదానం, వస్త్ర దానం చేయడం, బ్రాహ్మణులకు భోజనం పెట్టి తాంబూలం ఇవ్వడం వంటివి మంచి ఫలితాలను ఇస్తాయి.మహాలయ అమావాస్య రోజున తర్పణాలు వదిలే కార్యక్రమం పూర్తి చేశాక.. దసరా శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాక మాత్రమే తిరిగి శుభకార్యాలు ప్రారంభించాలి.

# దిగ్గజ సంస్థలకు శరాఘాతం

**- ట్రంప్ వీసా ఛార్జీలతో ఆర్థికంగా దెబ్బ**

**వాషింగ్టన్,సెప్టెంబర్20( వెలుతురు):**

హెచ్–1బీ వీసా కోసం కలలు కంటోన్న భారతీయుల నెత్తిన మరో బాంబు పేల్చారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. హెచ్–1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. ఈ పరిణామం భారతీయులపై తీవ్ర ప్రభావమే చూపించనుంది. భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు అత్యధికంగా హెచ్–1బీ వీసాల తోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. అటు అగ్రరాజ్య కంపెనీలు కూడా ఈ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం 2024–25 ఆర్థిక సంవత్సరం జూన్ 30 వరకు.. అమెరికా జారీ చేసిన మొత్తం




హెచ్–1బీ వీసాల్లో అత్యధికంగా అమెజాన్ దక్కించుకుంది. ఇక, ఈ జాబితాలో భారత్‌కు చెందిన టీసీఎస్ రెండో స్థానంలో ఉంది. ఇన్ఫోసిస్, విప్రో, –టె–క్ మహీంద్రా వంటి భారతీయ సంస్థలు కూడా ఉన్నాయి. ఈ విధానంతో ఆయా కంపెనీలు తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం ఐటీ కంపెనీలకు ఒక ఛాలెంజ్ అని గ్లోబల్ ట్రీ– కెరియర్స్ డైరెక్టర్, విదేశీ విద్యారంగ నిపుణుడు ఆలపాటి శు భకర్ అన్నారు. చిన్న టెక్ కంపెనీలకు ఇది పెనుభారంగా మారనుందని తెలిపారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు ఈ విధానం లాభం చేకూరుస్తుందని అదే సమయంలో తక్కువ ప్రతిభ గల ఉద్యోగులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయన్నారు.

# మహాభారం నా 30 ఏళ్ల కల

## ఇది సినిమా కాదు..ఓ యజ్ఞం

'మహాభారతం' సినిమా కోసం తాను 30 ఏళ్ల నుంచి కలలు కంటున్నట్లు- ఆమిర్ ఖాన్ తెలిపారు. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్‌పై అప్‌డేట్ ఇచ్చారు. ఈ ఇతిహాసానికి జీవం పోయడానికి తాను మూడు దశాబ్దాలుగా ప్రయత్నం చేస్తున్నట్లు- తెలిపారు. ఇది తన జీవితంలో అత్యంత ముఖ్యమైన ప్రాజెక్ట్ అని చెప్పారు. ఈ సినిమా కోసం ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. మరో రెండు నెలల్లో స్క్రిప్ట్ పనులు మొదలుకానున్నాయి. దీనిని ఒక సినిమాగా కాకుండా



యజ్ఞంలా పూర్తి చేయాలనుకుంటున్నా. ఈ సినిమా కోసం 30 సంవత్సరాలుగా ప్రణాళికలు వేసుకుంటున్నాను. ఇది నా జీవితంలోనే అతి ముఖ్యమైన ప్రాజెక్ట్. దీనికి ఎక్కువ సమయం పడుతుంది. మీ అందరూ మెచ్చేలా రూపొందించాలనుకుంటు-న్నా. దీనికోసం మీరంతా సిద్ధంగా ఉండాలి‘ అని ఆమిర్ తెలిపారు. గతంలో కూడా ఆయన ఈ సినిమా గురించి మాట్లాడారు. దీన్ని ఒకే భాగంలో చూపించలేమని.. అందుకే సిరీస్‌లుగా అందించాలని నిర్ణయించుకున్నట్లు- చెప్పారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రూపొందనున్నట్లు- తెలిపారు. ఇండస్ట్రీలో ఎంతోమంది దర్శకులు దీనికోసం వర్క్ చేయనున్నారని .. స్టోరీ రాయడం పూర్తైన తర్వాత నటీనటులను ఎంపిక చేస్తామని చెప్పారు. ఇక ఆమిర్‌ఖాన్ ఇటీ-వలే 'సితారే జమీన్ పర్', 'కూలీ' సినిమాలతో ప్రేక్షకులను మెప్పించారు. ప్రస్తుతం 'లాహోర్: 1947'లో నటించేందుకు సిద్ధమయ్యారు. రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. ఇందులో సన్నీదేవోల్ కీలకపాత్రలో కనిపించనున్నారు.

# ఓజీలో పవర్‌ఫుల్ రోల్‌లో శ్రియారెడ్డి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా ఓజీ. సుజిత్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో




ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీలో శ్రియారెడ్డి వన్ ఆఫ్ ది కీ రోల్ పోషిస్తుండగా.. డైరెక్టర్ సుజిత్ ఈ భామ కోసం ఎలాంటి పాత్రను రెడీ చేశాడోనని ఇప్పటికే మూవీ లవర్స్ తెగ చర్చించుకుంటున్నారు. అభిమానుల క్యూరియాసిటీ-కి తెరదించుతూ శ్రియా రెడ్డి రోల్‌పై క్లారిటీ- ఇచ్చేశారు మేకర్స్. తాజాగా ఓజీ నుంచి శ్రియా రెడ్డి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను షేర్ చేశారు. ఓజీలో ఈ బ్యూటీ- గీత పాత్రలో కనిపించనుండగా.. చీరకట్టు-లో ఉన్న శ్రియారెడ్డి కోపంతో తుపాకి ఎక్కుపెట్టడం చూడొచ్చు. ఇంతకీ గీత తుపాకి ఎవరిపైకి ఎక్కుపెట్టిందనేది సస్పెన్స్ నెలకొంది. ఈ విషయంపై క్లారిటీ- రావాలంటే మరో 5 రోజుల దాకా వెయిట్ చేయాల్సిందే. ఓజీతో బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్ డెబ్యూ ఇస్తున్నాడు. ఇటీవలే ఓజీ నుంచి అర్జున్ దాస్ క్యారెక్టర్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు మేకర్స్. బాక్సింగ్ ప్రిపరేషన్‌లో ఉన్న అర్జున్ దాస్ ఇం-టె-న్స్ పోస్టర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా తెలుగుతోపాటు- పలు భారతీయ భాషల్లో విడుదల కానుంది. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# 25 వరకు ఉంటామో పోతామో

## ఓజి హైప్‌పై సిద్ధూ కామెంట్స్


పవన్ కల్యాణ్ అభిమానులతో పాటు- సినీప్రియులంతా ఎదురుచూస్తోన్న చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోన్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే దీనిపై వరుస పోస్ట్‌లతో పవన్ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పుడు వీరి జాబితాలో యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ చేరారు. తాజాగా సిద్ధూ 'ఓజీ' హైప్ గురించి తన స్టైల్‌లో



పోస్ట్ పెట్టారు. దాన్ని అభిమానులు షేర్ చేస్తున్నారు. ఓజీ' హైప్ ప్రభావం మా హెల్త్‌పై పడేలా ఉంది. 25 వరకూ మేం ఉంటామో, పోతామో కూడా అర్థం కావట్లేదు. ఇప్పుడే ఇలాఉంటే ఇక 25 తర్వాత పరిస్థితి ఏంటో?. మీరు పవన్ కాదు.. మీరు గాలి తుపాను..‘ అంటూ పవన్‌ను తన పోస్ట్‌కు ట్యాగ్ చేశారు. దర్శకుడిని ట్యాగ్ చేస్తూ ఓజీ ఓ అద్భుతం అని సిద్ధూ పేర్కొన్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో చిత్రబృందం ప్రచారం జోరు పెంచింది. తాజాగా ఇందులో పవన్ పాడిన జపనీస్ పాటను విడుదల చేసింది. చిన్నప్పుడు నా గురువు చెప్పిన హైకూ చెప్తాను విను. వాషి యో వాషి.. అంటూ పవన్ చెప్పిన ఈ జపనీస్ హైకూ ఆకట్టుకుంది.


# నాగార్జున శివ.. మూవీ రీరిలీజ్

కొన్ని సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకుల మదిలో గుర్తుండిపోతాయి. వాటిలోని సన్నివేశాలు ఎప్పటికీ ట్రెండింగ్‌లో ఉంటుంటాయి. అలాంటి వాటిలో ఒకటి 'శివ'. అగ్ర కథానాయకుడు నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మరోసారి అలరించేందుకు సిద్ధమైంది. అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా నాగార్జున దీని రీ రిలీజ్ తేదీని ప్రకటించారు. నవంబర్ 14న ఈ సినిమా 4కే వెర్షన్‌లో విడుదల కానున్నట్లు- తెలిపారు. 1989లో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై 'శివ' విడుదలై టాలీవుడ్‌లో చరిత్ర సృష్టించింది. 'శివ' సినిమాకు ముందు దీని తర్వాత అనేంతగా ప్రభావం చూపింది. దీని రీరిలీజ్ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. ‘కొన్ని సినిమాలు తరాలు మారినా నిత్యనూతనంగానే ఉంటాయని నాన్న అనేవారు. అలాంటి చిత్రాల్లో 'శివ' కూడా ఒకటి. ఇప్పుడీ సినిమాను 4కేలో రిలీజ్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనకు ఇది మా నివాళి‘ అని తెలిపారు. మాఫియా నేపథ్యంలో కాలేజీ కుర్రాళ్ల మధ్య జరిగే రాజకీయాలపై ఈ సినిమా రూపొందింది. నాగార్జున సరసన అమల నటించిన ఈ చిత్రంలోని పాటలు నేటికీ -టె-ండింగ్‌లో ఉన్నాయి.




# దీపిక తాజా కామెంట్స్

## కల్కి గురించేనని ..నెట్టింట వైరల్




ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన దీపిక.. తన తాజా పోస్ట్‌తో మరోసారి వైరల్‌గా మారారు. భారీ ప్రాజెక్ట్ 'కల్కి 2' నుంచి ఆమెను తొలగించడంపై రకరకాల కామెంట్స్ వినిపిస్తోన్న నేపథ్యంలో నటి తాజాగా ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుక్ ఖాన్‌తో కలిసి ఆమె ఆరో సినిమా చేయడం గురించి ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా షారుక్ తనకు నేర్పిన పాఠం గురించి ప్రస్తావించారు. అయితే ఆమె పరోక్షంగా 'కల్కి 2' గురించే మాట్లాడారని సోషల్ మీడియాలో నెటిజన్లు చర్చించుకుంటున్నారు. 18 ఏళ్ల క్రితం 'ఓం శాంతి ఓం' సినిమా చేస్తున్నప్పుడు నాకు షారుక్ కొన్ని పాఠాలు నేర్పారు. సినిమాతో మనం ఏం నేర్చుకున్నాం.. అందులో ఎవరితో చేస్తున్నామనే విషయాలే.. సినిమా విజయం కంటే ప్రాధాన్యమైన అంశాలని చెప్పారు. నేను ఆ మాటలనే పూర్తిగా నమ్ముతాను. అప్పటినుంచి నేను తీసుకునే ప్రతి నిర్ణయం వెనక ఆ పాఠాన్నే అమలుచేస్తున్నానని తెలిపారు. ఇక తాను షారుక్‌తో ఆరో సినిమాలో నటిస్తున్నట్లు- చెప్పారు. ప్రస్తుతం దీపిక కామెంట్స్ వైరల్‌గా మారాయి. షారుక్, దీపికల కాంబో 'కింగ్' సినిమా తెరకెక్కుతోంది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఇది రానుంది. ఇక 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్‌లో దీపిక నటించడం లేదంటూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ దీనిపై పరోక్షంగా పోస్ట్ పెట్టారు. జరిగిన దాన్ని ఎవరూ మార్చలేరు. కానీ, తర్వాత ఏం జరగాలో మీరు ఎంచుకోవచ్చని రాసుకొచ్చారు. ఈ వ్యవహారంపై దీపిక ఎలా స్పందిస్తారా అని అందరూ అనుకున్నారు.



# ఆస్కార్ రేసులో పలు తెలుగు చిత్రాలు




ప్రపంచ వ్యాప్తంగా ఆస్కార్ అవార్డులకు ఉండే క్రేజ్ ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సినిమా రంగం, కళా రంగంలో ఉన్న ప్రతీ ఒక్కరూ ఆస్కార్ తాకాలనే కోరిక ఉంటారు. కానీ ఆస్కార్ దక్కడం అంటే మామూలు విషయం కాదు. ఇక మన దేశం నుంచి ప్రతీ ఏడాది ఆస్కార్ కోసం చాలానే చిత్రాలు పోటీ-పడుతుంటాయి. కానీ అది అంత సులభం కాదు. అయితే.. ఆస్కార్ రేసులో తెలుగు చిత్రాలు పోటీ-పడనున్నాయి. తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి సంక్రాంతికి వస్తున్నాం, కన్నప్ప, పుష్ప 2, గాంధీ తాత చెట్టు-, కుబేర సినిమాలు ఆస్కార్‌కి ఎంపికయ్యాయి. 2025 ఆస్కార్ అవార్డులకు భారత్ తరపున అధికారిక నామినేషన్ పొందాయి. ఇప్పటికే ఈ చిత్రాలు భారీ రికార్డులు సాధించాయి. ఎఫ్ 2,ఎఫ్ 3 వంటి సూపర్ హిట్స్ తర్వాత విక్టరీ వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. పక్కా ఫ్యామిలీ ఎంటర్ -టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. వెంకటేశ్, ఐశ్వర్య, మీనాక్షిల నటనతో పాటు- బుల్లిరాజు కామెడీ ఈ సినిమాకు హైలెట్‌గా నిలిచింది. దీంతో సంక్రాంతికి వస్తున్నాం సినిమా రూ. 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అల్లు అర్జున్ హీరోగా భారీ అంచనాలతో రూపొందించిన పుష్ప సెకండ్ పార్ట్ సినిమా గత ఏడాది డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. పుష్ప ది రూల్ పేరుతో ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. పుష్ప ది రైజ్ రిలీజ్ అయినప్పుడే సెకండ్ పార్ట్ పుష్ప ది రూల్ ఉంటుందని ప్రకటించారు. అలా ప్రకటించిన దాదాపు మూడేళ్ల తర్వాత ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ సినిమా మంచి టాక్ తెచ్చుకోవడమే కాదు కలెక్షన్స్ కూడా ఒక రేంజ్ లో తెచ్చుకుంది. అయితే సినిమా రిలీజ్ అయిన నెల తరువాత మరో 20 నిమిషాల నిడివి పెంచుతూ సినిమా యూనిట్ మరొక వర్షన్ రీలోడేడ్ అంటూ రిలీజ్ చేసింది. ఇది ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

# ఒక తలుపు మూసుకుంటే... మరోటి తెరిచే ఉంటుంది

**- హెచ్-1 బి వీసాల రుసుము పెంపుపై రాధికాగుప్తా**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20( వెలుతురు):**



ఒక తలుపు మూసుకుంటే.. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ఎన్నో తలుపులు తెరుచుకుంటాయి. 2025 నాటి భారతం.. 2005 నాటికంటే ఎంతో ఉత్తేజకరంగా ఉందని తన అనుభవాన్ని ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ రాధికాగుప్తా వెల్లడించారు. హెచ్-1బీ వీసా ఫీజును డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం పెంచిన వేళ రాధికాగుప్తా స్పందించారు. అమెరికాలో భారతీయ విద్యార్థులకు మారిపోతున్న అవకాశాల గురించి మాట్లాడారు. తాను 2005లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన సమయంలో హెచ్-1బీ వీసా నిబంధనలు అంతర్జాతీయ విద్యార్థులకు ఎంతో అనుకూలంగా ఉండేవని గుర్తు చేసుకున్నారు. 2008లో సంభవించిన ఆర్థికమాంద్యంతో అంతా మారిపోయింది. అది ఎంతో మంది జీవితాలను మలుపు తిప్పింది. ఆ సమయంలో భారతీయ విద్యార్థులు కొందరు స్వదేశానికి తిరిగివచ్చారు. వీసా ఉన్నవారుకూడా అలాగే చేశారు. అలా తిరిగి వచ్చినవారు భారత్‌లో సంతృప్తికరమైన జీవితాన్ని నిర్మించుకున్నారు. వ్యక్తిగతంగా, వృత్తిగతంగా ఎదగడమేగాకుండా దేశానికి సహకరిస్తున్నామనే సంతృప్తిని సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం అమెరికాలో చదువుకుంటు-న్న విద్యార్థులు ఆలోచనలు ఎలా ఉంటాయో నేను అర్థం చేసుకోగలను. కానీ ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అత్యంత నైపుణ్యం కలిగిన వ్యక్తులే తమ దేశానికి రావాలని కోరుకుంటున్నట్లు- ట్రంప్ వ్యాఖ్యానించారు. దేశ భద్రతను దృష్టిలోపెట్టు-కొనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వెల్లడించారు. కొత్త హెచ్-1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనా పైనా తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నిర్ణయం సెప్టెంబర్ 21 నుంచి అమల్లోకి వస్తుంది.

# ట్రంప్ వీసా పిడుగులతో టెక్ కంపెనీలు అప్రమత్తం

**- ఉద్యోగులు అమెరికా వీడి వెళ్లరాదటూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు**

**- విదేశాల్లో ఉంటు వెంటనే అమెరికా చేరుకోవాలని ఆదేశం**


**- మెక్రోసాఫ్ట్, మెటా, జెపి మోర్గాన్ వంటి సంస్థల హెచ్చరిక**

**వాషింగ్టన్,సెప్టెంబర్20( వెలుతురు):**




హెచ్-1బీ వీసాదారుల వార్షిక రుసుము లక్ష డాలర్లు విధిస్తూ అధ్యక్షుడు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసిన నేపథ్యంలో టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. నూతన నిబంధనల నేపథ్యంలో అమెరికా వెలుపల ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు సెప్టెంబరు 21లోపు తిరిగిరావాలని కోరుతూ మైక్రోసాఫ్ట్ తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అంతర్గత ఈమెయిల్ పంపించినట్లు రాయిటర్స్ కథనం వెల్లడించింది. అమెరికాలోనే విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు మంచి భవిష్యత్తు కోసం కొంతకాలం పాటు- అక్కడే పనిని కొనసాగించాలని సంస్థ సూచించినట్లు సమాచారం. హెచ్-1బీ వీసాపై ట్రంప్ ప్రకటన నేపథ్యంలో జుకర్‌బర్గ్ నేతృత్వంలోని టెక్ సంస్థ మెటా సైతం తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసింది. ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై పూర్తి స్పష్టత వచ్చేవరకు కనీసం రెండు వారాల పాటు అమెరికాలోని ఉద్యోగులు ఎక్కడికీ వెళ్లొద్దని సూచించింది. ఇతర దేశాల్లో ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు 24 గంటల్లోపు తిరిగి యూఎస్‌కు వచ్చేలా ఏర్పాట్లు- చేసుకోవాలని కోరింది. అమెజాన్, జేపీ మోర్గాన్ వంటి సంస్థలు కూడా ఇదే విధమైన అడ్వైజరీలు జారీ చేశాయి. ట్రంప్ తీసుకొచ్చిన ఈ నూతన నిబంధన సెప్టెంబరు 21 నుంచి వర్తించనుంది. ఈ నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత నుంచి హెచ్-1బీ వీసాదారులు ఎవరైనా అమెరికాలోకి ప్రవేశించాలన్నా.. లేదా ప్రవేశించే ప్రయత్నాల్లో భాగంగా ఈ వీసాకు దరఖాస్తు చేసుకున్నా లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను అప్రమత్తం చేస్తున్నాయి. ప్రఖ్యాత టెక్ కంపెనీలైన ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి సంస్థలు నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను అమెరికా ప్రాజెక్టులలో ఉంచడానికి చాలాకాలంగా హెచ్-1బీ వీసాలను వినియోగిస్తున్నాయి. ప్రస్తుతం హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు లాటరీ విధానం ఉంది. తొలుత లాటరీ దరఖాస్తుకు సాధారణ ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. చాలా సందర్భాల్లో కంపెనీలే వీసా ఛార్జీలను భరిస్తాయి. తాజాగా తీసుకున్న నిర్ణయం కంపెనీలకు పెను భారంగా మారనుంది. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది.

## అమెనికా పోలీస్ కాల్పుల్లో తెలంగాణ వాసి మృతి



**కాలిఫోర్నియా,సెప్టెంబర్20( వెలుతురు):**
తెలంగాణకు చెందిన 29 ఏళ్ల మహ్మద్ నిజాముద్దీన్ అనే వ్యక్తి అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన పోలీసులు కాల్పుల్లో మృతి చెందాడు. సెప్టెంబర్ 3వ తేదీన తన రూమ్‌మేట్‌తో జరిగిన గొడవ తర్వాత శాంటాక్లారా పోలీసులు అతడిని కాల్చి చంపారు. ఆ కాల్పుల ఘటనకు ముందు నిజాముద్దీన్ సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాను జాతి విద్వేషం, వివక్షకు గురైనట్టు- నిజాముద్దీన్ ఆరోపించాడు.

## ముగిసిన మిథున్ రెడ్డి సిట్ విచారణ

**విజయవాడ,సెప్టెంబర్20( వెలుతురు):**

మద్యం కుంభకోణం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి రెండో రోజు సిట్ విచారణ ముగిసింది. విజయవాడ సిట్ కార్యాలయంలో అధికారులు ఆయన్ను 4 గంటల పాటు- ప్రశ్నించారు. విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచి.. అనంతరం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. ఈ కేసులో ఏ4గా మిథున్‌రెడ్డి ఉన్నారు. కుంభకోణంలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు- సిట్ గుర్తించిన విషయం తెలిసిందే. తొలిరోజు శుక్రవారం సైతం మిథున్‌రెడ్డిని 4 గంటలపాటు- విచారించారు. 50కి పైగా ప్రశ్నలు సంధించినట్లు- సమాచారం. ఆయన ఏ ఒక్కదానికీ సరైన సమాధానాలు చెప్పలేదని తెలిసింది. మిథున్‌రెడ్డి కుటు-ంబీకులకు చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాల్లోకి మద్యం ముడుపుల సొమ్ము రూ.5కోట్లు జమ కావడంపై ప్రధానంగా ప్రశ్నించినట్లు- సమాచారం.

## దేశం విడిచి వెల్లండి

**- సిరియన్లకు అమెరికా హెచ్చరిక**

**న్యూయార్క్,సెప్టెంబర్20( వెలుతురు):**
అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా.. సిరియన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. దీనికింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. తాత్కాలిక రక్షణ హోదా కింద వేలాదిమంది సిరియన్లు అమెరికాలో నివసిస్తున్నారు. 2012 నుంచి దాదాపు 6వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు- అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ- అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాఫ్లిన్ స్పష్టం చేశారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఉగ్రవాదం, ఉగ్రకార్యకలాపాలకు సిరియా కేంద్రంగా మారిందని, తమ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అక్కడి వారిని తమ దేశంలో ఉండేందుకు అనుమతించడం కుదరదని ట్రిసియా పేర్కొన్నారు. 60 రోజుల గడువులోగా స్వచ్ఛందంగా దేశం వీడాలని, లేదంటే సంబంధిత చట్టాల కింద అరెస్టు, డిపోర్టేషన్ చేస్తామన్నారు.







Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com